## అర్హులైన ప్రతి ఒక్కరికి....
# సంక్షేమ పథకాలు

16లో...

-జిల్లా, మండల అధికారుల సమీక్షలో మంత్రి శ్రీధర్‌బాబు

**మల్హర్‌రావు, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 15, మార్చి 2024 | 16 పేజీలు


## అంతులేని హామీలిచ్చి అధికారంలోకి...
# వచ్చారు..



8వ పేజీలో


• ఎన్నికల హామీలను అమలుపరుచాలి

• ఎంపి మాలోతు కవిత

**నర్సింహులపేట, ప్రభాతవార్త**

గత ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు పరుచాలని మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో అంతులేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో చెరువులన్ని జలకళతో పొంగి పొర్లేవని ఈరోజు ఆకేరు, పాలేరు వాగులు పూర్తిగా ఎండిపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు నన్ను గెలిపిస్తే ప్రజలకు అండగా ఉంటూ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగడుతానన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు మైదం దేవెందర్‌నాయక్, రైతుసమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు రవి, నాయకులు సురేష్, వంశీ, రవీందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, రమేష్‌రెడ్డి, వెంకన్న, రమేష్, వీరస్వామి, ఎంపిటిసిలు మధు, నాయకి, అనిల్

## బీఆర్ఎస్'లో
# అసమ్మతి జ్వాల



వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఖరారుపై వ్యతిరేకత

పార్టీ సభ్యత్వం లేని కావ్యకు టికెట్ ఎలా ఇస్తారని


మిగతా ఆశావాహుల అసంతృప్తి

మతాంతర వివాహం చేసుకున్న ఆమెకు

టికెట్ ఎలా కేటాయిస్తారని మండిపాటు

కేసీఆర్‌ను కడియం శ్రీహరి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపణ

2లో..



**వరంగల్, ప్రభాతవార్త :**

వరంగల్ బీఆర్ఎస్ పార్లమెంట్ టికెట్ కడియం కావ్యకు ప్రకటించిన నేపథ్యంలో టీఆర్ఎస్‌లో అసమ్మతి జ్వాల భయటపడ్డాయి. కనీసం బీఆర్ఎస్‌లో సభ్యత్వం కూడా



## పదవ తరగతి
# పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

-ఇన్విజిలేటర్లు, పరీక్ష కేంద్రాల చీఫ్

9వ పేజీలో



**ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి**

ఈ నెల 18వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు జరుగనున్న 10వ తరగతి పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాలులో 10వ తరగతి పరీక్షలు నిర్వహణపై ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లతో జిల్లా కలెక్టర్ సమీక్ష

## ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా..
# అన్నిచర్యలు

-రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

వివరాలు 16లో..



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాలలో 9 కోట్ల ఏడు లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాపలకాలను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ

# డబుల్ ఇంజన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంది

-రాష్ట్రంలో 17 ఎంపీ సీట్లు మావే
-రాముని పేరుమీద ఓట్లు అడుగుతున్న బీజేపీ
-మార్పు కోరిన ప్రజలు బీఆర్ఎస్‌కు ఓట్లేయరు
-మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రం డబల్ ఇంజన్ ప్రభుత్వంతో అభివృద్ధి చెందుతుందని జోస్యం చెప్పారు. గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రెస్మీట్‌లో మాట్లాడుతూ.. తెలంగాణలోని గత ప్రభుత్వాలు రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉంటే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉండడం వల్ల అభివృద్ధి శూన్యం అని ఎద్దేవ చేస్తూ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వంలో కాంగ్రెస్ ఉండడం వల్ల కేంద్రంలో కాంగ్రెస్ అన్ని రకాల అభివృద్ధి పనులు రాష్ట్రంలో జరుగుతాయని అన్నారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే 6 గ్యారంటీలో రెండు గ్యారంటీలు అమలు చేశామని, మిగతా నాలుగు గ్యారంటీలు అమలు చేసి రాష్ట్రంలోని 17 ఎంపీ సీట్లు గెలుస్తామని అన్నారు. బీజేపీ రాముడు పేరు మీద ఓట్లు అడుగుతుందని, రాష్ట్రంలో బీజేపీ అభ్యర్థులు లేరని, తెలంగాణ రాష్ట్ర ప్రజల మార్పు కోరడం వల్ల బీఆర్ఎస్‌కు ఓట్లు వేయరని అన్నారు. గౌరెల్లి ప్రాజెక్టుపై అపోహలు వద్దని త్వరగా పరిష్కారిస్తా అని వారు హామీ



ఇచ్చారు. నిర్వాసితులపై పోలీసు లాటిలు గాని, అధికారులు వేధింపులుగానే ఉండవని, తానే స్వయంగా వెళ్లి వారి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారంటీలుతో పాటు మహిళలకు వడ్డీ రుణాలతో మహిళలు ఉచితవస్సు ప్రయాణంతో మహిళలు సంతోషంగా ఉన్నారని అన్నారు. కచ్చితంగా తెలంగాణలో 17 ఎంపీ సీట్లు గెలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో అసమ్మతి జ్వాల

మొదటి పేజీ తరువాయి :

లేని ఆమెకు ఎలా సిట్టింగ్ ఇస్తారని పలువురు ప్రశ్నిస్తు న్నారు. కూతురు కావ్యకు ఎంపీ టికెట్ ఇప్పించేందుకు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్ఎస్ అధినేతను బ్లాక్‌మెయిల్ చేశారని ఆరోపిస్తున్నారు.

**రహస్య సమావేశం**

వరంగల్ బీఆర్ఎస్ పార్లమెంట్ టికెట్ కడియం కావ్యకు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం పట్టణంలో ఓ బీఆర్ఎస్ నేత ఇంట్లో రహస్య సమావేశం నిర్వహించారు. కడియం కావ్యకు టికెట్ ఇవ్వడంపై వారు మండిపడ్డారు. ఈ విషయంలో కేసీఆర్ నిర్ణయం సరైంది కాదని వ్యతిరేకించారు. ఆమెకు కనీసం పార్టీ సభ్యత్వం కూడా లేదని మండిపాటు. అమె మంతాంతర వివాహం చేసుకుందని, ఎస్సీనే కాదని ఆరోపించారు. కడియం శ్రీహరి కుట్రలకు మాజీ ఎమ్మెల్యేలు రాజయ్య, అరూరి రమేష్ పార్టీ వీడి వెళ్లిపోయారని ఆరోపించారు. ఎస్సీ రిజర్వుడ్ స్థానములో కనీసం వెయ్యి ఓట్లు లేని బైండ్ల సామాజిక వర్గానికి ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. తన కూతురు కావ్యకు టికెట్ ఇవ్వకుంటే కాంగ్రెస్‌లోకి



పోతానని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను బ్లాక్‌మెయిల్ చేశారని తెలిపారు. ఇప్పటికైనా కేసీఆర్ పునరాలోచించాలని కోరారు. లేనిచో రెండు మూడు రోజుల్లో మా కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జోరిక రమేష్‌వ బోడ డిన్న, చింతల యాదగిరి, బండి రజినీకుమార్, బెల్లికొండ వీరేందర్, బుద్దె వెంకన్న తదితరులు ఉన్నారు.

## మహిళలు చైతన్యవంతులు కావాలి..

వీణవంక, ప్రభాత వార్త:

నేటి సమాజంలో మహిళలు చైతన్యవంతులు కావాలని బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన అన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకుని వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి(కల్లుపల్లి) గ్రామంలో గురువారం బాల వికాస స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. 1986లో వచ్చినప్పటికి ప్రభుత్వాలు పకడ్బందీగా అమలు చేయలేకపోవడం వల్ల పాశుపథాస్త్రం లాంటి ఈ చట్టం కూడా మిగతా చట్టాల లాగే నీరు కారిపోతుందని అన్నారు. బిల్లులు తీసుకున్నప్పుడే ఏదైనా మోసం జరిగితే వినియోగదారుల ఫోరంలో కేసు వేయవచ్చునని, కేసు వేస్తే నష్టపోయిన వినియోగదారులకు కోర్టు ఖర్చులతో సహా నష్టపరిహారం చెల్లిస్తారని ఆమె తెలిపారు.

## నగర మేయర్‌ను కలిసిన నూతన

# బల్దియా కమిషనర్

పోచమ్మ మైదాన్, మార్చి 14, (ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు నూతన కమిషనర్‌గా అశ్విని తానాజీ వాకడే గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణిని వారి ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు నగరంలో వివిధ అభివృద్ధి పథకాల కింద చేపట్టబడి కొనసాగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిపై కాసేపు కూలంకుషంగా చర్చించారు. అనంతరం బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పలువురు ఉన్నతాధికారులను మర్యాద పూర్వకంగా కలిశారు.



## పంచాయతీ రికార్డులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

రఘునాథపల్లి, మార్చి14 (ప్రభాతవార్త :



మండలకేంద్రమైన రఘునాథపల్లి గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం జరిగిందని గ్రామస్తులు గతంలోఇచ్చిన ఫిర్యాదు మేరకు అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా 2019-2024సంవత్సరానికి సంబంధించిన పలు రికార్డులను, నీటివన్ను, ఇంటివన్ను, నిర్మాణం పనులకు అనుమతికి సంబంధించిన వివరాలను రికార్డుల ద్వారా పరిశీలించారు. పరిశీలనలో కొన్ని అవకతవకలను గుర్తించామని, పూర్తిస్థాయిలో మరోసారి రికార్డులను పరిశీలించి ఎంతమేరకు అవినీతి జరిగిందా లేదా గుర్తించి బాధ్యులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీవో రంగాచారి, వో అనిల్‌కుమార్, ఎంపీవో వెంకటేశ్వర్లు, బలరాం, పంచాయతీ కార్యదర్శి కవిత పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

భూపాలపల్లి రూరల్, మార్చి 14 (ప్రభాతవార్త:



పల్లెల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం భూపాలపల్లి మండలంలోని పంబాపూర్, ఆజాంనగర్, రాంపూర్ గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రంగాల్లో పల్లెలను అభివృద్ధి చేసే దిశగా పని చేయడం జరుగు తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పల్లెల్లో నెలకొన్న మౌళిక సదుపాయల కల్పనపై దృష్టి పెట్టారన్నారు. ఇందుకు గాను నియోజకవర్గానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేశారని తెలిపారు. గ్రామాల్లో సీసీరోడ్లు, సైడ్ డ్రైనేజీలు, కమ్యూనిటీ భవనాలతో పాటు త్రాగునీటి సమస్యల తీర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంరక్ష హస్పిటల్‌లో ప్రపంచ

# కిడ్నీ దినోత్సవ వేడుకలు

**ఆరోగ్యవంతమైన జీవనానికి ఆహారపు అలవాట్లు ముఖ్యం**

**డైరెక్టర్ పోలా నటరాజ్**

పోచమ్మ మైదాన్, మార్చి 14, (ప్రభాతవార్త



సంరక్ష సూపర్ స్పెషాలిటీ హస్పిటల్‌లో గురువారం ఘనంగా ప్రపంచ కిడ్నీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ నెఫ్రోలాజిస్టు డాక్టర్ బి.మల్లేశ్వర్ విచ్చేసి కిడ్నీ రోగులకు తగు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవనశైలి, మంచి ఆహారపు అలవాట్లు నేర్చుకుని ప్రస్తుత పరిస్థితుల్లో వేగంగా మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు కారణంగా ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని అన్నారు. మన శరీరంలో కిడ్నీలు చాలా ముఖ్య భాగమని, మనం ఆరోగ్యంగా ఉండడానికి అనేక విధాలుగా ఉపయోగ పడతాయని, వ్యర్ధ పదార్థాలను తొలగించడానికి రక్తపోటును నియంత్రించడంలో కిడ్నీలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని తెలిపారు. కిడ్నీల పనితీరు వాటిపై అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం మార్చి 14న నెఫ్రోలాజిస్టు డాక్టర్ బి.మల్లేశ్వర్ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం హస్పిటల్ డైరెక్టర్ పోలా నటరాజ్, డాక్టర్ బి.మల్లేశ్వర్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి మెమొంటో అందించారు. ఈ కార్యక్రమంలో సంరక్ష మల్టీ స్పెషాలిటీ హస్పిటల్స్ వైస్ చైర్మన్ డాక్టర్ కాసర్ల తిరుపతి రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ పోలా నటరాజ్‌తో పాటు డాక్టర్ లక్ష్మి దీపక్, డాక్టర్ బి.శ్రీనివాస్, డాక్టర్ శ్రావ్యరెడ్డి, సరిత, సాయి, జ్యోతి, ఇంఛార్జి ఎం.సాయితేజ, కె.శ్రీనివాస్, హుస్సేన్, రాజు, ఆనంద్, హెచ్ఆర్ మౌనిక, భరత్‌లు పాల్గొన్నారు.

## చరవాణిలను అప్పగించిన ఇన్స్‌పెక్టర్ శివకుమార్

పోచమ్మ మైదాన్, మార్చి 14, (ప్రభాతవార్త



ఇటీవల పలు సందర్భాల్లో పోగొట్టుకున్న వారి చరవాణిలను ఇంతేజార్గంజ్ ఇన్స్‌పెక్టర్ మచ్చ శివకుమార్ నేతృత్వంలో సీఇఐఆర్ పోర్టల్ ద్వారా కనుక్కుని 3 చర వాణిలను పోగొట్టుకుని యజమానులకు స్వయంగా ఇన్స్‌పెక్టర్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా మీ మొబైల్ పోగొట్టుకున్నట్లయితే ముందుగా మీ సేవలో దరఖాస్తు చేసుకుని అనంతరం సిఇఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు.

## జనగామ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలి

### -బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప

*బచ్చన్నపేట, మార్చి14 (ప్రభాతవార్త) :*

జనగామ నియోజకవర్గంలోని బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల జనగామ రూరల్ మండలాల్లో విపరీతమైన కరువు కాటకాలు కరాల నృత్యం చేస్తున్నప్పటికీ ఈ ప్రాంత ఓట్లతో గెలిచిన స్థానికేతరుడైన ఎమ్మెల్యే కానీ అధికార కాంగ్రెస్ పార్టీ గానీ చెరువులు నింపడానికి కానీ భూగర్భజలాల పునరుద్ధరణకై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అని జనగామ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప అన్నారు. గురువారం పలు గ్రామాల్లో పంటపొలాలను ఆయన సందర్శించి పరిశీలించారు. గత సంవత్సరం జనగామ ప్రాంతంలో భారీగా కురిసిన వడగండ్ల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇవ్వల్సిన డబ్బులు సైతం నేటికీ రైతుల ఖాతాల్లో జమకాకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి కరువు కాటకాల సమయంలో రైతులకు అందించే ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన పథకాన్ని కూడా రాకుండా అడ్డుకున్న పార్టీలకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్లు రాకుండా చేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై



ఉందన్నారు. ఈరోజు ఈ మట్టి కరువుతో అల్లాడుతుంటే పరాయి ఎమ్మెల్యే అయిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి పత్తా లేకుండా పోయాడన్నారు. ఎమ్మెల్యే పల్లా కానీ, కాంగ్రెస్‌పార్టీ నాయకులకు గానీ ఈ ప్రాంత రైతాంగంపై చిత్తశుద్ధి ఉంటే జనగామ కలెక్టర్‌లో ఖాతాలో మగ్గిపోతున్న వడగండ్ల వాన రైతుల డబ్బులు వారి ఖాతాల్లో రాబోయే 48గంటలలో వేయించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. తరువాత ఎన్నికల నోటిఫికేషన్ వస్తే ఎవరూ ఏమీ చేయలేరు కాబట్టి మీకు రైతుల పక్షాన రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

## నేరాలు-దారుణాలు

## వైభవోపేతంగా అభయాంజనేయస్వామి దేవాలయ చతుర్థవార్షికోత్సవం

*జనగామ కల్చరల్, మార్చి14 (ప్రభాతవార్త) :*



జిల్లాకేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీ మూలబావిలో వెలసిన శ్రీ హనుమత్‌రామనాథ సహిత శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో గురువారం చతుర్థ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ మోహనకృష్ణ భార్గవ వైదిక నేతృత్వంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, నవగ్రహారాధన, నవకలశస్థాపన, కలశారాధనలు నిర్వహించారు. అనంతరం శ్రీ అభయాంజనేయ స్వామివారికి నవ కలశాలతో వివిధ ఫల రసాలతో, పంచామృతాలతో, హరిద్రా కుంకుమ సింధూర గంధాదులతో, పలు సుగంధ ద్రవ్యాలతో ప్రధాన కలశాలతో నేత్రపర్వంగా పూర్ణకలశ కుంభాభిషేకం నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామివారికి విశేష అలంకరణలు జరిపారు. భక్తుల గోత్రనామాలతో అష్టోత్తర శతనామార్చనలు, మహా భోగము, మహా నీరాజనం, మహా మంత్రపుష్పం, ఆరాధనలు జరిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, వేదాశీర్వచనం అందించారు. పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు గజ్జెల నర్సిరెడ్డి, యెలసాని కృష్ణమూర్తి, రాంబాబు, కందడి మల్లారెడినడ, జక్కానర్సిరెడ్డి, ఉపేందర్‌రెడినడ, పాశం శ్రీశైలం, కొర్రెముల రాంప్రసాద్, కల్లెం నాగరాజు, సంజీవ్‌రెడ్డి, తూముకుంట్ల ఉమాకర్, రవి, అభిగౌడ్ పాల్గొన్నారు.

## అమరుల పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలి

*బచ్చన్నపేట, మార్చి14 (ప్రభాతవార్త) :*

దోపిడి విముక్తి కోసం అంతరాలు లేని సమాజం కోసం పోరాటం చేసి అమరులైన అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సీపీఎం తమ్మడపల్లి నాయకులు బెల్లంకొండ సుధాకర్ సంస్మరణ సభ మిన్నలాపురం ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈసభకు ముందు సుధాకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు నుంచి నమ్మిన సిద్ధాంతాన్ని ఎర్రజెండాను చేతపట్టి ప్రజాసమస్యలకోసం పనిచేసిన వ్యక్తి సుధాకర్ అన్నారు. జనగామ ప్రాంతంలో ప్రజాసమస్యల పరిష్కారంలో సీపీఎం పార్టీ నిరంతరం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ నిత్యం ప్రజల వెంటే ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారంలో సీపీఎం పార్టీ కీలక భూమిక పోషిస్తుందన్నారు. ప్రజలకోసం ప్రజాసమస్యల పరిష్కారం కోసం పనిచేసే అమరులైన అమరవీరుల స్ఫూర్తితో ప్రజలు ఉద్యమాలకు సిద్ధం




కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేష్, సుంచు విజేందర్, బూడిదగోపి, ఉపేందర్, గంగాపురం మహేందర్, గణేష్, రామగళ్ల అశోక్, వెంకటవ్వ, పర్వతం నర్సింహులు, రాజు, కరుణాకర్ రాములు పాల్గొన్నారు.

## రోడ్లు మంజూరు చేయాలని వినతి



*రఘునాథపల్లి, మార్చి14 (ప్రభాతవార్త) :*

రఘునాథపల్లి మండలం కోడూరు నుంచి లింగాలఘణపురం మండలం చీటూరు లింక్‌రోడ్డు మంజూరు చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి సింగపురం ఇందిరను కలిసి గురువారం కోడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఇందిర మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ గుర్తుందని, ఎన్నికల్లో గెలువకపోయినా సంబంధిత మంత్రితో మాట్లాడి రోడ్డు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పూజారి మదన్‌మోహన్, శాగంటి అంజయ్య, సానికె చంద్రయ్య, శాగంటి పర్శరాములు, బండ అనిల్ పాల్గొన్నారు.

## ప్రభుత్వభూమి అక్రమంగా పట్టా చేసుకున్నందుకు విన్నూత్న నిరసన

### - మెడలోపూలమాల.. చేతిలో వినతిపత్రం పట్టుకుని పాదయాత్ర

### - చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎస్సీమోర్చజిల్లా అధ్యక్షుడు ముక్కస్వామి డిమాండ్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రభుత్వానికి చెందిన ఎండోమెంట్ భూమిని కొంత అక్రమంగా ఓ ప్రజాప్రతినిధి భర్త ఎవరికి తెలియకుండా తనపేరుమీద అధికారులకు చేతివాటం చూపించి మరీ ఎక్కించుకున్నాడు. ఈవిషయమై అదేగ్రామానికి చెందిన బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు ముక్కాస్వామి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం విన్నూత్న రీతిలో మేడలో పూలమాలవేసుకుని చేతిలో వినతిపత్రంపట్టుకుని పాదయాత్రగా గ్రామం నుంచి జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌కు చేరుకుని కలెక్టరేట్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపిన అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన సంఘటన గురువారం జరిగింది. వినతిపత్రంలో ఫిర్యాదు దారుడు బీజేపీ ఎస్సీమోర్చ జిల్లా అధ్యక్షుడు ముక్కాస్వామి పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి.. జనగామ మండలం చౌడారం గ్రామంలో సర్వే నెంబర్ 288లో రంగనాయకుల స్వామి దేవాలయంకింద 7.00ఎకరాల ఎండోమెంట్ భూమి ఉందని తెలిపారు. 2018లో గ్రామ ఎంపీటీసీ సలేంద్ర మహేశ్వరి భర్త సలేంద్ర శ్రీనివాస్ ఎవరికి తెలియకుండా సర్వే నంబర్ 288 నుంచి 288/ఎ3గా బై నెంబర్ వేసి అప్పటి జనగామ తహసీల్దార్ (ప్రస్తుతం కలెక్టరేట్‌లో ఏఓగా పనిచేస్తున్న)కు డబ్బులు ఇచ్చి 1.00ఎకరం భూమి సలేంద్ర శ్రీనివాస్ పేరుపై ఎక్కి ంచుకున్నట్లు ఆరోపించారు. అదేవిధంగా సర్వేనంబర్ 0.10 లో కూడా 35.00గుంటల భూమిని అక్రమంగా తన అనుచరుల పేరుమీద పట్టా చేసి దీనిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ



ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపిస్తూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈవిషయమై జిల్లా కలెక్టర్ తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

## సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్‌కు అభినందనలు

*గార్ల, మార్చి14 (ప్రభాతవార్త):*



మేడ్చల్ జిల్లాలో కెవిఆర్ బెస్ లైన్ రిసోర్స్ ఎంప్లాయిస్ యూనియన్ వెరిఫికేషన్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శి, గార్ల స్థానికులు పాలడుగు భాస్కర్‌కు సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. ఈనెల13న జరిగిన కెవిఆర్ బెస్‌లైన్ రిసోర్స్ ఎంప్లాయిస్ యూనియన్ వెరిఫికేషన్ ఎన్నికల్లో ప్రత్యర్థి డిఆర్‌టియు అధ్యక్షులు నారాయణపై 167ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారని హర్షంవ్యక్తం చేశారు. విజయం సాధించడం పట్ల సిపిఎం అనుబంధ ప్రజా సంఘాలు, సిఐటియు అనుబంధ కార్మిక సంఘాలు, ప్రముఖులు, శ్రేయోభిలాషులు, చిన్ననాటి మిత్రులు, పూర్వవిద్యార్థులు, తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## నవసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు కారల్‌మార్క్స్

*గార్ల, మార్చి14 (ప్రభాతవార్త):*

మనిషిని మనిషి దోపిడీచేసే విధానాన్ని అంతం చేసే మార్గాన్ని చూపి దోపిడీలేని నవసమాజ స్థాపనకు కృషిచేసిన మహనీయుడు కారల్‌మార్క్స్ అని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. జర్మన్‌శాస్త్రవేత్త, ఆర్థిక, సామాజికశాస్త్రవేత్త, సోషలిస్ట్ విప్లవకారుడు కారల్‌మార్క్స్ 141వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక మంగపతిరావు భవన్‌లో సిపిఎం ఆధ్వర్యంలో మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పనిగంటల తగ్గింపు,జీవించడానికి సరిపడ వేతనాలు, మెరుగైన పరిస్థితులు, ప్రజాస్వామిక హక్కుల కోసం కార్మిక సంఘాలు పెట్టుబడిదారి, భూస్వామ్య ప్రభుత్వాలపై తిరుగుబాటు చేయడంలో, శ్రమదోపిడి తీరుతెన్నులపై ప్రపంచం మేలుకొలిపే విధంగా రచనలు చేశారని, యజమానుల శ్రమదోపిడి అరికట్టేందుకు పోరాటమే మార్గంగా సమసమాజ నిర్మాణానికి బాటలు వేశారన్నారు. దోపిడి లేని నవసమాజ స్థాపనకు తనజీవితాన్ని త్యాగం చేసిన విప్లవకారుడని, మహోన్నతుడని కొనియాడారు. కారల్‌మార్క్స్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు కార్మికులు ప్రవీణ్‌కుమార్, భిక్షం, అంజయ్య, కోటయ్య, సాయి, శ్రీను, శ్యాం, రాము, ఎల్లయ్య, రాజేష్, సంపత్, సర్వేష్, రామకృష్ణ, మల్లేష్, నవీన్, వెంకటేష్, తదితరులున్నారు.

# జిల్లాలో నాణ్యమైన నిరంతర విద్యుత్ అందిస్తున్నాం

**-తప్పుడు ప్రచారంతో మాశ్రమను అగౌరవపరుచొద్దు**

**-విద్యుత్ శాఖ ఎస్ఈ మల్బూరు నాయక్**

మల్హర్‌రావు, మార్చి 14, ప్రభాతవార్త

మండలంలో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవానికి శంకుస్థాపనలకు వచ్చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పర్యటనలె విద్యుత్ కష్టాలు అని ఓపత్రికలో ప్రచురించడం భాదకరమని జిల్లా విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ మల్బూరు నాయక్ అన్నాడు. మండలంలో మంత్రి పర్యటన సుమారు నాలుగు గంటల పాటు సాగిందని, అన్ని కార్యక్రమాలు విద్యుత్ వెలుగులోనే కొనసాగాయని, మల్లారం కస్తూరిభా బాలికల వసతి గృహంలో జిరగిన కార్యక్రమంలో 33కేవి లైన్‌లో ఎర్త్ సమస్య తలెత్తడంతో విద్యుత్ అంతరాయం జరిగిందని, దాన్ని కేవలం 4నిమిషాలలోనే సరఫరాను పునరుద్ధరించామని అన్నారు. పని కట్టుకొని కొందరూ విద్యుత్ శాఖపై లేనిపోని నిందారోపణలు చేయడం



సమంజసం కాదని, విద్యుత్ శాఖ సిబ్బంది అహర్నిషలు శ్రమించి లైన్‌ల నిర్వహణ, బ్రేక్ డౌన్స్, ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలు, ట్రిప్పంగ్స్‌ను తగ్గించడం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం అత్యధిక పీక్ డిమాండ్ 15623మెగావాట్లను చేరుకోవడం జరిగిందని, అలాంటి పరిస్థితుల్లో కూడా అంతరాయాలు లేకుండా వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని, అంత డిమాండ్ నమోదు కావడం రాష్ట్ర చరిత్రలోను మొదటిసారి అన్నారు. అధికారిక కరెంట్ కోతలు లేవని, విద్యుత్ శాఖపై దుష్ప్రచారం చేయడం సరైనది కాదని తెలిపారు. రాత్రి, పగలు తేడా లేకుండా పనిచేసే విద్యుత్ శాఖ సిబ్బందిపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని, ప్రజలకు నిరంతర విద్యుత్ వెలుగులు అందిస్తామని, ఇందులో ఎటువంటి సందేహం లేదని ఎస్ఈ మల్బూరు నాయక్ స్పష్టం చేశారు.

## కాటారం వార్త

కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## ప్రభుత్వంపై బురదజల్లడం మానుకోవాలి

**-పత్రికలు ప్రజల పక్షాన వ్యవహరించాలి**

**-ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు**

మల్హర్‌రావు, మార్చి 14, ప్రభాతవార్త



మండలంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పర్యటనలో భాగంగా మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని కస్తూరిభా బాలికల వసతిగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేవలం నాలుగు నిమిషాల విద్యుత్ అంతరాయాన్ని ప్రతిపక్ష పార్టీకి కరపత్రంలా పనిచేసే ఓపత్రికలో ప్రభుత్వంపై విషం చిమ్మె ప్రయత్నం చేశారని, దీన్ని కాంగ్రెస్ పార్టీ తరపున, ప్రజల తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు అన్నారు. పత్రికలు ప్రజల యొక్క అవసరాలను, కష్టాలను ప్రతిబింబించేలా వ్యవహరించాలే కానీ ఒకరి స్వార్థం కోసం తప్పుడు ప్రచారం చేయడం సమంజసం కాదని అన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే విద్యుత్ విషయంలో గానీ ఇతన అభివృద్ధి పనులలో గానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మెరుగైన పనితనంతో ముందుకు సాగుతుందని, ఇట్టి విషయాన్ని ప్రజాక్షేత్రంలో నిరూపించడానికి సిద్ధమని ఎంపిపి సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కేవలం 100రోజుల్లోనే మండలానికి కోట్ల రూపాయల అభివృద్ధి పనులతో ముందుకు సాగుతుంటే ప్రతిపక్ష పార్టీ ఓర్వలేక పత్రికను అడ్డంపెట్టుకొని రాజకీయం చేస్తుందని విమర్శించారు. ఇకనైన ఇలాంటి చౌకబారు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ఒన్న తిరుపతి రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య, మాజీ ఎంపిటీసీ తిర్రి సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును సన్మానించిన ఆర్యవైశ్య సంఘం

**-వైశ్య కార్పోరేషన్ ఏర్పాటుపై హర్షం**

మల్హర్‌రావు, మార్చి 14, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఆర్యవైశ్య మండల సంఘం, వాసవిక్లబ్ సభ్యులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉన్నత సామాజిక వర్గం అని చోప్పబడే ఆర్యవైశ్యుల్లో కూడా పేదవారు ఉన్నారని గుర్తించి, వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వైశ్య కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని, కార్పోరేషన్ ఏర్పాటుకు సహకరించిన ప్రభుత్వ పెద్దలు మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ మండల అధ్యక్షుడు కుక్కడపు అశోక్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు, కొయ్యూర్ మాజీ ఉపసర్పంచ్ మమత, బెజగం సతీష్, ఒల్లాల నాగరాజు, ఒల్లాల రమేష్, రేపాల రాము, రేపాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా ధృక్పథంతో విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నాం

**-ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు**

**-ఆదర్శలో అలరించిన ఫేర్వేల్ డే వేడుకలు..**

**-పాద పూజతో భావోద్వేగానికి గురైన తల్లిదండ్రులు**

కాటారం, మార్చి 14, ప్రభాతవార్త



మీ ప్రేమ కోరే చిన్నారులం..మీ ఒడిన ఆడే చందమామలం..గోరు ముద్దలెరుగని బాలకృష్ణులం..బాధపైకి చెప్పుకొని బాల ఏసులం.. ఆలోచించండి ఓ అమ్మా..నాన్న ఏం చెప్పగలం మీకు ఇంతకన్నా.. అంటూ తల్లిదండ్రుల విలువ, బాధ్యతలను గుర్తు చేస్తూ పిల్లలు ఆడిపాడారు. గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర అంటూ చదువు నేర్పించిన గురువుల రుణం తీర్చుకోలేమంటూ.. మాతృదేవోభవ.. పితృదేవోభవ.. అంటూ తల్లిదండ్రుల గొప్పతనంను వివరించిన తీరు ఆహుతులను కన్నీరు పెట్టించింది. మండలకేంద్రంలోని ఆదర్శ విద్యాసంస్థలో బుధవారం రాత్రి నిర్వహించిన ఫేర్వేల్ డే వేడుకలు అలరించాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో వారి తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రుల గొప్పతనాన్ని తెలియజేసే విధంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలతో వారు భావోద్వేగానికి గురయ్యారు. ఈసందర్భంగా ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ..విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ఎంతో మందిని దేశ, విదేశాల్లో ఉన్నత స్థానంలో నిలిచేలా కృషి చేస్తున్నామన్నారు. గత 34సంవత్సరములుగా సేవా ధృక్పథంతో విలువతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, యోగా గురూజీలు గౌరోజు సదానందం, శ్రీనివాస్, వేద పండితులు కృష్ణమోహన్ శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపి అభ్యర్థిగా గోమాసె శ్రీనివాస్‌ను ప్రకటించడం పట్ల హర్షం

కాటారం, మార్చి 14, ప్రభాతవార్త



పెద్దపల్లి పార్లమెంటు బిజేపి ఎంపి అభ్యర్థిగా గోమాసె శ్రీనివాస్‌ను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బిజేపి పార్టీ కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా కాటారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యేకు ఎవరికీ ఓటు వేసినా కానీ ఎంపికి మాత్రం మోడీకే ఓటేయాలని ప్రజలు నిర్ణయించుకున్న నేపథ్యంలో పెద్దపల్లి ఎంపిగా గోమాసె శ్రీనివాస్‌ను ప్రకటించడం పట్ల పెద్దపల్లి ఎంపి సీటును బిజేపి గెలువడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో బిజేపి మండల ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, కార్యదర్శి వేముల లింగయ్య, నాయకులు గంట రామచంద్రం, తోకల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్**

మహాముత్తారం, మార్చి 14, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో రేపు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మహాముత్తారం (అడవిముత్తారం) ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..లోక్ అదాలత్‌లో న్యాయశాస్త్ర కోవీదులు, అధికార, అనధికార ప్రముఖుల సమక్షంలో స్నేహపూరిత వాతావరణంలో ఉభయ పక్షాలకు ఆమోదయోగ్యమైన తీర్పు ద్వారా కేసులలో తుది పరిష్కారం పొందవచ్చని అన్నారు. వ్యవ ప్రయాసలు లేని సత్వర న్యాయం పొందాలంటే లెక్ అదాలత్ వ్యవస్థను వినియోగించుకోవాలని సూచించారు. చిరకాలంగా కోర్టులందు అపరిష్కృతంగా నిలిచిపోయిన కేసులను లోక్ అదాలత్‌ల ద్వారా వరిష్కరించుకోవాలని ఎస్సై మహేందర్ కుమార్ తెలిపారు. తక్కు వ్యవధిలో ఖర్చు లేకుండా కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. భార్యభర్తల మధ్యగల వివాహ సంబంధమైన వివాదములు, మనోవర్తి, విడాకులు, అత్తింటివారి యారళ్ల పిల్లల మనోవర్తి, అన్ని



రకాల సవిల్ కేసులు, భూవివాదాలు, చట్టరీత్యా రాజీకి అర్హమైన అన్ని రకాల క్రిమినల్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులలో లోక్‌అదాలత్‌ల ద్వారా శాశ్వతమైన, అంగీకరా యోగ్యమైన సత్వర పరిష్కారా లను పొందవచ్చునని అన్నారు. పలుమార్లు తిరగవలసిన పని లేకుండా సుహృద్భావ వాతావరణంలో అప్పీలు లేని, న్యాయబద్ధమైన అంతిమ తీర్పు పొందాలంటే లోక్ అదాలత్‌లను వినియోగించుకోవాలని ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్ తెలిపారు.

# మండలంలో పలు అభివృద్ధి పనుల కోసం రూ.9.7 కోట్ల నిధులతో శంకుస్థాపన

**-మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ**

**-రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



ప్రభాతవార్త, ఎల్కతుర్తి: మండల కేంద్రంలో ఎల్కతుర్తి మండలంలో 9.7 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రహదారులు, భవనాల శాఖ నుండి 8 కోట్లతో వల్బాపూర్ నుండి దండేపల్లి రోడ్డు వెడల్పుకి శంకుస్థాపన చెయ్యగా మండలంలోని 11 గ్రామాలకు మంజూరు అయిన 47 లక్షలతో 12 పనులకు శంకుస్థాపన, అగ్మెంటేషన్ ఆఫ్ పీడబ్ల్యూఎస్ స్కీమ్ కింద శంకు స్థాపన చేసి త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం నుండి ఎల్కతుర్తి మండలంలోని 6 గ్రామాలకు మంజూరు అయిన 7 పనులకు 35 లక్షలతో ఓపెన్ జిమ్‌ల నిర్మాణాలకు శంకుస్థాపన చెయ్యగా భూమి విసంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు అప్పచేప్పమని.. అలాగే మండలంలోని 6 గ్రామాలకు 6 పనులకు 25 లక్షలతో వంటగది నిర్మాణం, టాయిలెట్లు, ఏర్పాటు కమిటీ వేసి పకడ్బందీగా సంబంధిత అధికారులు ఏర్పాటు చేయాలని సందర్భంగా అన్నారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా 63 మందికి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే పాఠశాలలో కిచెన్ షేడ్స్, జిమ్స్, టాయిలెట్స్ నిర్మాణం చేపడుతున్నామని, విద్యార్థులకు ప్రత్యేకంగా స్పోర్ట్స్ లో ప్రత్యేకంగా జిమ్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలలో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తు, 25 కోట్ల మంది ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని, ఆరు గ్యారెంటీలో రూ.500కే గ్యాస్, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, 10 సంవత్సరాల్లో ఇవ్వని రేషన్ కార్డు ఇప్పుడు ఇస్తున్నాం అని, అలాగే మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తూ కోటీశ్వరులు చేసే కార్యక్రమం నడుస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎంపీడీవో విజయ్‌కుమార్, తహసిల్దార్ జగత్ సింగ్, ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగ్గేడ తహసిల్దార్ జగత్‌సింగ్, ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగ్గేడ నగేష్, ప్రభుత్వ అధికారులు డిఈఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ సాంబశివరెడ్డి, డిఎల్‌పిఓ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ రాజ్ అధికారులు, అనధికారులు, ఆర్డిఓ, డిఎల్బిఓ, ప్రభుత్వ అధికారులు పాల్గొనగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంపీటీసీ ఇంద్రసేనా రెడ్డి, సంతాజి డాక్టర్ రమేష్, శనిగరం వెంకటేష్, పాల్గొన్నారు.




## ఎర్రగట్టు వెంకన్న ప్రాంగణంలో టాయిలెట్స్

**-నేదునూరి కోటేశ్వర్ దాతృత్వంలో నిర్మాణం**



హసన్ పర్తి ప్రభాతవార్త: హసన్ పర్తి మండల కేంద్రంలో శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు మార్చి 25 నుంచి ఐదు రోజులపాటు ఘనంగా జరుగుతాయి. ఈ బ్రహ్మోత్సవాలకు వరంగల్ ఉమ్మడి జిల్లాతో పాటు కరీంనగర్, హైదరాబాద్, నల్లగొండ, తదితర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరవుతారు. సమయంలో భక్తులు ముఖ్యంగా మహిళలు టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీన్ని గ్రహించిన హసన్ పర్తి గ్రామానికి చెందిన నేదునూరి కోటేశ్వర్(బిల్డర్) తన దాతృత్వాన్ని చాటుకొని ఆలయ ప్రాంగణంలో తన సొంత డబ్బులతో టాయిలెట్స్ నిర్మాణాన్ని గురువారం చేపట్టాడు. తాను అమితంగా కొలిచే శ్రీ వెంకటేశ్వర స్వామికి ఇలా పనిచేసే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని కోటేశ్వర్ తెలిపారు. రానున్న రోజుల్లో సైతం తన వంతు భక్తిని చాటుకొనుటకు ఆ వెంకటేశ్వర స్వామి అవకాశాలను కల్పించాలని కోరుకున్నట్లు ఆయన తెలిపాడు. గురువారం చేపట్టిన భూమి పూజ కార్యక్రమంలో పాల వెంకటేశం, ఎలక రాజు, సదానందం, పూజారులు పార్థసారధి, శ్రీనివాసచార్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక



ప్రభాతవార్త- బాలసముద్రం: ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై హనుమకొండ పదో డివిజన్‌లో సుమారు 200 మంది బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వరంగల్ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో చేరారు. హన్మకొండ పదో డివిజన్ పద్మాక్షి కాలనీకి వడ్డెర వాడలో బొంత రమేష్ అతని అనుచరులు సుమారు 200 మంది బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎస్.కుమార్‌యాదవ్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, చీకటి ఆనంద్, మాజీ కార్పొరేట్ తాడిశెట్టి విద్యాసాగర్, నసీం జహాన్, కానుగంటి శేఖర్, మాడిశెట్టి సతీష్, మహ్మద్ జాఫర్, తోట పవన్, సయిండ్ల శ్రీకాంత్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం



భీమదేవరపల్లి ప్రభాతవార్త: భీమదేవరపల్లిలో పలు అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. గురువారం ఎంపీఈప జక్కుల అనిత రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కంటే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని, గ్రామాల్లో త్రాగునీటి సరఫరాకు మిషన్ భగీరథకు 35 లక్షలతో 15 అభివృద్ధి పనులను 28 లక్షలతో మౌలిక వసతుల అయినా వంట గదుల నిర్మాణానికి పంచాయతీరాజ్ ద్వారా 20 లక్షల నిధులతో జిమ్ముల ఏర్పాటు ఐదు కోట్లతో రోడ్ల వెడల్పు మనమత్తు కోసం మంజూరు చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ శిక్తపట్నాయక్, సిఈఓ ఆర్‌డిఓ ఎ ఎమ్మార్వో ప్రవీణ్, ఎంపీడీవో వీరేశం, జెడ్పిటిసి వంగ రవి, వైస్ ఎంపీపీ ఎప్రజా, ఆర్‌ఎస్‌డబ్ల్యూ రాజ మల్లారెడ్డి, ఎంపీటీసీలు అయినా అప్పని పద్మ, సాతూరిరమ, సీనియర్ కార్యకర్తలు, మాజీ ఎంపీపీ అశోక్, ముఖర్జీ కేతిరి, లక్ష్మారెడ్డి, కొల్లుగూరి రాజు, ఆదిరి రవి, మహిళలు పాల్గొన్నారు.

## పొన్నంను సన్మానించిన రెడ్డి సంఘం



భీమదేవరపల్లి ప్రభాతవార్త: మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను రెడ్డి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. గురువారం మండల రెడ్డి సంఘం అధ్యక్షులు కొడకండ్ల సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రెడ్డి రాష్ట్ర సంఘ నాయకులు పాడి గణపతి రెడ్డి, మీసం సురేందర్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఇటీవల కేబినెట్ సమావేశంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆమోదించిన నందు వల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పూలగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లా రెడ్డి సంఘం నాయకులు చాడా సత్యనారాయణ రెడ్డి, వాసుదేవ రెడ్డి, మార్పాటి శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, తదితర రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఎర్రగట్టు వెంకన్న గుడి చైర్మన్ లేనట్టే

**-కొత్త ఆనవాయితికి తెరలేపిన ఎమ్మెల్యే**

**-ఎర్రగట్టు జాతర అభివృద్ధిపై అనాసక్తి**



హసన్ పర్తి ప్రభాతవార్త: హసన్ పర్తి మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా నిర్వహించుకునే శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈ సంవత్సరం తోతూ మంత్రంగా జరిగేటట్టుగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే బ్రహ్మోత్సవాలకు నెల ముందే కమిటీని ఏర్పాటు చేసి జాతరకు కావలసిన వసతులను ఏర్పాటు చేసుకోవడం ఆనవాయితీగా వస్తుంది. కానీ ఈ సంవత్సరం పది రోజుల ముందు వరకు కూడా కమిటీని నియమించకుండా కాలయాపన చేయడం వలన జాతర సమయంలో భక్తులకు ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు సమయం లేకుండా పోయింది. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేకు జాతరపై పూర్తి అవగాహన లేకపోవడం, స్థానికంగా గ్రూపు రాజకీయాలు ఏర్పడడం ఇందుకు కారణం కావచ్చు. జాతర మరో పది రోజుల్లో జరగనున్న విషయం తెలిసిందే. ఇందుకు జాతర కమిటీ అంటూ 14 మందితో ఓ కమిటీని వేసి చేతులు దులుపుకున్నట్లు స్థానికంగా చర్చించుకోవడం జరుగుతుంది. పది సంవత్సరాలు అధికారానికి దూరంగా ఉండటం లేక కొత్తగా వచ్చిన పదవి ఉత్సాహం తెలియదు గానీ స్థానిక ఎమ్మెల్యే కమిటీ ఏర్పాటులో నూతన ఒరవడికి తెరతీసారని, హసన్ పర్తి, భీమారం గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఎన్నడూ లేనివిధంగా కొత్త ప్రాంత సభ్యులను కమిటీలో చేర్చడం ఏమిటని ఎర్రగట్టు వెంకన్న భక్తులు ప్రశ్నిస్తున్నారు. వందల ఏళ్లుగా హసన్ పర్తి, భీమారం గ్రామాలకు చెందిన వ్యక్తులు మాత్రమే కమిటీ సభ్యులుగా కొనసాగుతూ వస్తున్నారు. కానీ ఈసారి ఆనవాయితీ తప్పినదని భక్తులు భావిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎవరిని నొప్పియ్యకుండా కమిటీని రూపొందించినట్లు తెలుస్తుంది. చైర్మన్ లేకుండా కమిటీ ఏమిటని? ఆ కమిటీలో ఉన్న సభ్యులు ఎవరి ఆధీనంలో పనిచేయాలని! ఇంత మంది కమిటీ సభ్యుల పెత్తనాన్ని ఆలయ ఈవో ఎలా తట్టుకుంటారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వెంకటేశ్వర స్వామి గుడి ప్రాంగణ అభివృద్ధికి ఎంతోమంది దాతలు ఎదురుచూస్తున్నప్పటికీ, వారి నుంచి విరాళాలు తీసుకునే వ్యక్తులు కరువైనట్లుగా ఈసారి జాతర జరగబోతుందో నేమోనని అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఆలయ ప్రాంగణ ప్రాంతంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయి. జాతర సమయంలో వచ్చే భక్తులకు, నీటి కొరత, టాయిలెట్స్, లడ్డు పులిహోర తయారు చేసే రూములు లేక వెలవెల పోతుంది. ఇన్ని సమస్యలను ఆలయ ఈవో ఎలా తీర్చుతాడో వేచి చూడాలి.

## ఎక్స్ పార మిలటరీ పోర్స్ సర్వీస్ మెన్ సమస్యలను పరిష్కరించాలి

**-టీజెస్ అధికారి కాడారి బిక్షపతి**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి: మండల కేంద్రంలో తెలంగాణ జయంతి సెక్రటరీ కదారి బిక్షపతి గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెంట్రల్ పారా మిలిటరీ ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ జిల్లా నుండి గురువారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని, మా యొక్క సమస్యలు వాటిని వివరించడం జరిగిందని, దానికి పొన్నం ప్రభాకర్ సానకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని అనడం ఆనందంగా ఉందాని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ సురేంద్రనాథ్, సెక్రటరీ ఎలిగంటి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, కదారి బిక్షపతి, తెలంగాణ జాయింట్ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని**

**ములుగు, మార్చి 14, ప్రభాతవార్త :**

మార్చి 18 వ తేదీ నుండి ఏప్రిల్ 2 వ తేదీ వరకు నిర్వహించబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 21 పరీక్షా కేంద్రాలు ఉన్నాయని వీటిలో జిల్లా మొత్తంలో 3088 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని, పరీక్షల నిర్వహణ లో 21 మంది చీఫ్ సూపరింటెండెంట్, 22 మంది డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లు మరియు 200 మంది ఇన్విజిలేటర్లు, రెండవ ప్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్షల నిర్వహణలో పాల్గొంటారని వారు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణలో పరీక్షలు నిర్వహించుటకు చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ లకు డీఈఓ. ఈ క్రింది సూచనలు చేయడం జరిగింది. పరీక్షా కేంద్రంలోకి ఎవరికీ కూడా ఎటువంటి మొబైల్ ఫోన్లు మరియు ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదు. పరీక్ష జరుగుతున్న సమయంలో మొదటి అరగంట లోగా పరీక్షా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ ఎస్కార్ట్ వారి ఫోన్ ద్వారా విద్యార్థుల హాజరు వివరాలను ఉన్నత ఉన్నతాధికారులకు తెలియజేయాలి. చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్ట్మెంటల్ అధికారులు ప్రతిరోజు ప్రశ్నాపత్రాల సీల్ ఓపెన్ చేయడం, వితరణ చేయడం మరియు జవాబు పత్రాలను సీల్ చేయడం వంటి ముఖ్యమైన పనులన్నింటిని సిసి కెమెరాలో నమోదు అయ్యేలా పనులు చేయాలి. చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ అధికారులు, కస్టోడియన్ జాయింట్ కస్టోడియన్లు పోలీస్ అధికారుల సమక్షంలో పరీక్ష జరిగే రోజుకు సంబంధించిన ప్రశ్న పత్రాల బాక్స్ సీల్ ఓపెన్ చేసి పోలీస్ ఎస్కార్ట్ సహాయంతో మాత్రమే సకాలంలో పరీక్షా కేంద్రాలకు ప్రశ్న పత్రాలను తీసుకెళ్లాలి. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధిగా అమలు చేయాలి. విద్యార్థులు స్క్రీనింగ్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష గదిలోకి అనుమతించాలి. విద్యార్థినుల స్క్రీనింగ్ కోసం మహిళా ఉపాధ్యాయుల సహాయం తీసుకోవాలి. చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్ట్మెంట్ అధికారులు ఇన్విజిలేటర్లు పరీక్షా ప్రారంభానికి ఒకరోజు ముందుగానే సమావేశం నిర్వహించి తగిన సూచనలు చేయవలెను. చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్ట్మెంట్ అధికారులు పరీక్ష పూర్తయిన అనంతరం సమాధాన పత్రాలను కెమెరా పర్యవేక్షణలో క్లాత్ బ్యాగ్ లో సీల్ చేసి ఎస్కార్ట్ సమక్షంలో పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ చేయగలరు. ప్రతి పరీక్షా కేంద్రంలో లాగ్ బుక్ తో పాటు అన్ని రకాల రిజిష్టర్లను నిర్వహించాలి. అధికారులు సమయ సారిణి ప్రకారం పరీక్షా కేంద్రంలో విధులు నిర్వహించాలి. ఆర్టీసీ బస్సులు పరీక్షల సమయంలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులకు అందుబాటులో ఉండేలా షెడ్యూల్ చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించడం జరిగింది.



**10వ తరగతి విద్యార్థులకు సూచనలు...**

విద్యార్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాలలోకి తీసుకుపోరాదు. పరీక్ష కేంద్రానికి ప్రతీ రోజు హాల్ టికెట్ తీసుకురావాలి. లేని యెడల పరీక్షా కేంద్రంలోకి అనుమతించే అవకాశం లేదు. పరీక్షా కేంద్రంలోనికి ముందు రోజే పరీక్షా కేంద్రాన్ని సందర్శించుకోవాలి. పరీక్షా సమయంలో విద్యార్థులందరూ పరీక్షా కేంద్రంలోనే ఉండాలి. మధ్యలో పరీక్షా కేంద్రం నుండి బయటకు రాకూడదు. పరీక్షా ప్రారంభానికి ముందు రోజే హాల్ టికెట్ పై ఉన్న వివరాలను సరిచూసుకోవాలి. ప్రతీ రోజు ఉదయం 8.30 గంటల లోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఓ.ఎంఆర్ షీట్పై ఉన్న వివరాలను ప్రతీ రోజు విధిగా సరి చూసుకోవాలి. ప్రశ్న పత్రం మీద, సమాధన పత్రం, గ్రాఫ్ పేపర్పై పార్ట్ బి పేపర్ పై విద్యార్థులు హాల్ టికెట్ నెంబర్ను రాయాలి.

ఏసీజీఈ అప్పని జయదేవ్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో చాలా అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసుకోవాలని, ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ లకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో జిల్లా విద్యాశాఖ అధికారి నెంబర్ 8977924554 మరియు ఏసీజీఈ నెంబర్ 9912342270 సంప్రదించగలరని, కంట్రోల్ రూం నెంబర్ 9010008345 సంప్రదించగలరని ఆయన తెలిపారు.

# ములుగు వార్త

## వెంటకయ్య కుటుంబానికి పరామర్శ



**ఆత్మకూరు మర్చి ప్రభాతవార్త**

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బయ్య వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని గురువారం, పీ ఆర్ టి యు ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటయ్య కుటుంబానికి అండగా వుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీ ఆర్ టి యు ఎస్, నాయకులు, తిరుపతిరెడ్డి, రవిందర్రెడ్డి, రాజిరెడ్డి మహేందర్రెడ్డి భాను ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్య సాధనకు కృషిచేయాలి

**విద్యార్థులు కలలు సాకారం చేసుకోవాలి**

**కలాం ఫౌండేషన్ అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్**

**ములుగు, మార్చి 14, ప్రభాతవార్త :**

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషిచేయాలని కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం జరిగిన స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని పదవ తరగతి చదువుతున్న 10 మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారని, కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు (ఫస్ట్) సాధించిన వారికి రూ. 10116 లు, సెకండ్ వచ్చిన వారికి రూ. 516 లు బహుమతిగా అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్, ప్రైమరీ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, గుగులోతు రాందేవ్, గ్రామ మాజీ సర్పంచ్ గట్టు కుమార స్వామి, ఉపాధ్యాయులు బిల్ల శ్రవంత్, బండి సురేష్, పద్మ, సుధాకర్, శ్రీనివాస్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## పత్తిపల్లి పాఠశాలలో గణిత స్థిరాంకం పై డే వేడుకలు

**ఘనంగా అంతర్జాతీయ గణిత దినోత్సవం**

**గణితమంటే స్పష్టత, ఖచ్చితత్వం, వేగం**

**జీవితం గణితంతో ముడిపడి ఉంటుంది**

**ప్రధానోపాధ్యాయురాలు సి. ప్రేమలత**



**ములుగు, మార్చి 14, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని జడ్పీహెచ్ఎస్ పత్తిపల్లి అంతర్జాతీయ గణిత దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సి. ప్రేమలత ఆధ్వర్యంలో పై లోగోనే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్య జీవితంతో గణితం ముడిపడి ఉందని, విద్యార్థులు చిన్ననాటి నుండే గణితం నేర్చుకోవాలని సూచించారు. గణిత ఉపాధ్యాయురాలు ఎస్. మురళీధర్ పై విలువను గురించి వివరిస్తూ ఇది ఒక గణిత స్థిరాంకమని వృత్తం చిన్నదైనా దానియొక్క చుట్టుకొలత, వ్యాసముల నిష్పత్తి ఎల్లప్పుడు సమానంగా 3.141 గా ఉంటుందని తెలిపారు. దీనిని గణితానికి పరిచయం చేసింది భారత గణిత శాస్త్రవేత్తలైన ఆర్యభట్ట, మాధవన్ లేనని అన్నారు. పై వంటి గణిత ఆవిష్కరణలను విద్యార్థులకు బాల్యం నుండే వివరిస్తే వారు గణితంపై ఆసక్తిని, అన్వేషణను కొనసాగించి ఉజ్వల భవిష్యత్తుకై అడుగులు వేస్తారని అందుకే ప్రతి విద్యాసంస్థ పై డే ను వేడుకగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సి. ప్రేమలత, ఉపాధ్యాయులు అంగోతు రాజు నాయక్, ఎస్. మురళీధర్, ఎన్. రజిత, ఎస్. నర్సింహాచారి, కే. నాగేందర్, అజ్మీర ప్రతాప్, పోరిక అనంతరాం, శివకుమార్ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## కష్టపడి చదివితేనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

**వేదవ్యాస పాఠశాలలో విద్యార్థుల ఫేర్వెల్**

**కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే చల్ల రాజు**

**విద్యార్థులు లక్ష్య సాధన దిశగా కృషిచేయాలి**

**వేదవ్యాస పాఠశాల హెచ్.ఎం పోశాల వీరమల్లు**




**వెంకటాపూర్, మార్చి 14, ప్రభాతవార్త :**

విద్యార్థులు కష్టపడి చదివితేనే జీవితంలో బంగారు భవిష్యత్తు ఉంటుందని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని వేదవ్యాస హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు పోశాల వీరమల్లు అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ప్రతీ విద్యార్థి ఒక నిర్దిష్టమైన లక్ష్యం ఎంచుకొని దానిని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. లక్ష్య సాధన కోసం విద్యార్థులు కష్టపడాలని, కష్టపడకుండా ఏది సాధించలేమని ఆయన పేర్కొన్నారు. తాను కూడా ఎంతో కష్టనష్టాలకు ఓర్చి నేడు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. మహనీయుల బాటలో క్రమశిక్షణతో నడిచి మంచి ఫలితాలను సాధించాలని, పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు పోశాల వీరమల్లు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన విద్యార్థులు చదువుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సకల సౌకర్యాలతో, బోధనాపరంగా అపారమైన అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో నిత్యం విద్యార్థుల ఉన్నతి కోసం శ్రమిస్తున్న పాఠశాల వేదవ్యాస హైస్కూల్ అని ఆయన తెలిపారు. నేడు వేదవ్యాస పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో వివిధ హోదాల్లో అనేక ప్రభుత్వ కొలువులు సాధించి పనిచేస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థిపై మా ఉపాధ్యాయులు ప్రత్యేకమైన శ్రద్ధ చూపుతూ వారిలో దాగిఉన్న నైపుణ్యాలను వెలికి తీస్తున్నారని అన్నారు. గత 20 సంవత్సరాల నుండి 10 వ తరగతి వార్షిక ఫలితాల్లో జిల్లా వ్యాప్తంగా ర్యాంకులు సాధిస్తూ జిల్లా ఉన్నతాధికారుల నుండి ఎన్నో అవార్డులు పొందిన సంస్థగా తమ పాఠశాల నిలిచిందని తెలిపారు. వేదవ్యాస పాఠశాలలో చదివే విద్యార్థులు ఉపాధ్యాయుల కృషి ఫలితంగా చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడలలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని పోశాల వీరమల్లు వివరించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికి రానున్న పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాషబోయిన జగన్, డైరెక్టర్లు చింతిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, పసునూటి రాజయ్య, దగ్గు ప్రభాకర్ రావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జీడబ్ల్యుఎంసీ కమిషనర్గా అశ్విని తానాజీ వాకడే

**వరంగల్ కార్పోరేషన్, మార్చి 14 ప్రభాతవార్త :**



జీడబ్ల్యుఎంసీ కమిషనర్గా అశ్విని తానాజీ వాకడేను నియమిస్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈసందర్భంగా కమిషనర్గా గురువారం సాయంత్రం అశ్విని తానాజీ వాకడే ప్రధాన కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు.

# యువత పారిశ్రామిక రంగాల దిశగా అద్భుతాలు సృష్టించాలి

## "మేరా యువ భారత్ "లో జాతీయ మర్చి టాస్క్‌ఫోర్స్ డైరెక్టర్

**ఏటూర్‌నాగారం, మార్చి 14, ప్రభాతవార్త:** యువత పారిశ్రామిక రంగాలవైపు ప్రయాణించి తాయరీ మరియు సేవా వ్యాపార రంగాల్లో అద్భుతాలు సృష్టించాలని, నేటి విద్యార్థులే రేపటి పారిశ్రామిక వేత్తలు అని జాతీయ మర్చి టాస్క్‌ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఏటూర్‌నాగరం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సుగంధ ద్రవ్యాల అభివృద్ధి సంస్థ స్పైసెస్ బోర్డు కామర్స్ మరియు ఇండస్ట్రీ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. చిన్నా అధ్యక్షతన " మేరా యువ భారత్" సుగంధ ఉద్యోగ మంథన్ వర్క్‌షాపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ మర్చి టాస్క్‌ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పారిశ్రామిక రంగాలలో అద్భుతాలు సృష్టించాలని, నేటి విద్యార్థులే రేపటి పారిశ్రారమిక వేత్తలు అని యువతకు పిలుపునిచ్చారు. స్పైసెస్ బోర్డు ఆధ్వర్యంలో మేరా యువ భారత్ కార్యక్రమాన్ని ఈ కళాశాలలో నిర్వహించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. భారత ప్రభుత్వం సూక్ష్మ మరియు లఘు పరిశ్రమల శాఖ నుండి ములుగు జిల్లాలో క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాంని మంజూరు చేయించి స్థానిక యువతకు ఉపాధి కల్పించే విధంగా ప్రణాళికలు రూపొంది మంజూరు కోసం పంపినట్లు సాంబశివారెడ్డి తెలిపారు. స్పైసెస్ బోర్డు వరంగల్ రీజనల్ కార్యాలయం సహాయ సంచాలకురాలు విజ్ఞిష్న మాట్లాడుతూ సుగంధ ద్రవ్యాల ఎగుమతి దారులు మరియు వ్యాపారులకుఉ అందిస్తున్న పథకకాలను ఆమె వివరించారు. యువత ఎగుమతి దారులు కావడానికి అవసరమైన పారిశ్రామిక వేత్తలకు అందిస్తున్న రాయతీలను వివరించారు. సుగంధ ద్రవ్యాల ఎగుమతి ద్వారా జాతీయ ఆధాయంలో రెవెన్యూ రాబడి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అనంతరం జిల్లా పరిశ్రమలశాఖ మేనేజర్ సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీ, సేవల వివరాలను విద్యార్థులకు వివరించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరంగల్ రూరల్ రీజనల్ మేనేజర్ ఎండి అబ్దుల్ రెహమాన్ తమ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పారిశ్రామిక వేత్తల కోసం అమలు చేస్తున్న రుణ పథకాలను తెలియజేశారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులందరికీ స్పైసెస్ బోర్డు నుండి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులను కళాశాల ప్రిన్సిపల్ చిన్నా అధ్యాపక బృధంతో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆహారశుద్ధి పరిశ్రమల రిసోర్స్ పర్సన్ శ్రీకాంత్; స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ములుగు మేనేజర్ జనార్ధన్, ఏటూర్‌నాగారం ఎస్‌బిఐ మేనేజర్ భిక్షపతి మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఐక్యూ ఏసి కోర్డినేటర్ డాక్టర్ ఎం. రవీంధర్, కళాశాల అధ్యాపకులు స్వామి, రరేణుక, ఎం. విజలక్ష్మీ, కళాశాల సిబ్బంది మరియు విద్యార్తులు సుమారు 200 మందికి పైగా పాల్గొనడం జరిగింది.






## ఉత్సాహంగా బల్దియా మహిళా ఉద్యోగుల క్రీడలు

**వరంగల్ కార్పోరేషన్, మార్చి 14 ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బల్దియా మహిళా ఉద్యోగులకు క్రీడలు నిర్వహిస్తుండగా గురువారం నిర్వహించిన క్రీడల్లో వారు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈసందర్భంగా బల్దియా ఇండోర్ స్టేడియంలో బల్దియా మహిలా ఉద్యోగులు, సిబ్బందికి వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించినట్లు అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ తెలిపారు. అనంతరం విజేతలుగా నిలిచిన వారికి అదనపు కమిషనర్ బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రవి, కోచ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగురాలికి ఊపిరి పోసిన పోలీసులు

### బాధితురాలికి మనోధైర్యం నింపుతున్న ఎస్సై
### రక్తపు మడుగులోని సారక్కకు పోలీసుల సహాయం
### నాడు ఎస్సై స్పందించకపోతే మరణం తప్పకపోవు
### పోలీసులకు, వైద్యులకు కృతజ్ఞతలు తెలిపిన సారమ్మ



**ములుగు, మార్చి 14, ప్రభాతవార్త :** వెంకటాపూర్ పోలీసులు సకాలంలో స్పందించడంతో రక్తపు మడుగులో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఓ వికలాంగురాలు (పొన్నం సారక్మ) ప్రాణాపాయం నుండి తప్పించుకుంది. లక్ష్మీదేవిపేటలో భూముల వివాదం కారణంగా తన స్వంత సోదరుడే వికలాంగురాలు అయిన సోదరి అని చూడకుండా గొడ్డలితో దారుణంగా గాయపరిచాడు. సమాచారం అందుకున్న వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు వెంటనే స్పందించకపోతే ఓ నిండు ప్రాణం పోయేది. ప్రాణాపాయంలో ఉన్న పొన్నం సారక్మను హన్మకొండ లోని ఎన్ఎస్ఆర్ ఆసుపత్రిలో చేర్పించి ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులతో మాట్లాడి వైద్య సేవలందించి ప్రాణం నిలబెట్టారు. సుమారు నెల రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితురాలి ఆరోగ్యం కుదుట పడగా ఆమెను ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేశారు. అంతటితో ఆగక వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు సారమ్మతో పాటు ఆమె సాదరి వికలాంగురాలైన రమను, వృద్ధురాలైన తల్లిని అప్పుడప్పుడు పరామర్శిస్తూ వారికి మనోధైర్యం నూరిపోస్తున్నారు. అందులో భాగంగానే గురువారం లక్ష్మీదేవిపేటలోని సారమ్మ ఇంటికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎలాంటి సమయంలో నైనా నన్ను సంప్రదించండని, మీకు ఎలాంటి సహాయం ఐనా చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. కాగా వెంకటాపూర్ ఎస్సై చేసిన మంచి పనితో ఒక నిండు ప్రాణం దక్కడంతో గ్రామంలో పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

**బాధ్యతగల అధికారి ఎస్సై చల్ల రాజు**

**కలాం ఫౌండేషన్ అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్**

వెంకటాపూర్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న చల్ల రాజు విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తున్నారని కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండీ. సర్వర్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం తెలిపారు. ఆయన విధుల్లో చేరినప్పటి నుండి మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతున్నారని అన్నారు. లక్ష్మీదేవిపేటలో వికలాంగురాలైన యువతీ ప్రాణాపాయ స్థితిలో ఉండగా ఆమె ప్రాణాలు రక్షించడం ఆయన నిబద్ధతకు, అంకిత భావానికి నిదర్శనమని వారు తెలిపారు.

**వెంకటాపూర్ ఎస్సై రాజుకు రుణపడి ఉంటా...**

వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తనకు ప్రాణం పోశారని బాధితురాలు పొన్నం సారమ్మ తెలిపారు. తాను ప్రాణాపాయ స్థితిలో ఉన్న తనను తక్షణమే ఆసుపత్రికి తరలించి తనను రక్షించారని అన్నారు. తనకు ప్రాణం పోసిన ఎస్సైతో పాటు పోలీసు కానిస్టేబుల్‌లకు, వైద్య సేవలు అందించిన వైద్యులకు, ఎన్ఎస్ఆర్ ఆసుపత్రి యాజమాన్యానికి సారక్కతో పాటు ఆమె సోదరి పొన్నం రమ, తల్లి కృతజ్ఞతలు తెలిపారు.

# ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## గుత్తికోయ గూడెంను సందర్శించిన ఎం.హెచ్.ఎన్ జాయింట్ డైరెక్టర్ పద్మజ

### పీహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన వైనం
### డా. శ్రీకాంత్ ఆధ్వర్యంలో గుత్తికోయలకు వైద్య పరీక్షలు



**వెంకటాపూర్, మార్చి 14, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రానికి సుమారు 12 కిలో మీటర్ల దూరంలో ఉన్న రోలు బండ అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న గుత్తికోయ గూడాన్ని వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. చీర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మాతా సంరక్షణ మరియు పోషణ జాయింట్ డైరెక్టర్ డా. పద్మజ, డా. సౌజన్య లు సందర్శించారు. అంతకు ముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో జరుగుతున్న ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సక్రమంగా సద్వినియోగం చేస్తున్నారా లేదా అని డాక్టర్ రిషితను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ప్రోగ్రాం జరుగుతున్నట్లు మీ అందరికి ఎలా తెలుసని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది హాజరు పట్టిక, మందుల నిల్వల రిజిష్టర్లు పరిశీలించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయా అని ఫార్మసిస్ట్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత ట్రాక్టర్ సాయంతో 12 కిలోమీటర్ల దూరంలో అటవీ ప్రాంతంలో ఉన్న రోలు బండ గుత్తికోయ గూడెంను ఆమె సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సదానందం, హెచ్ఈ భాస్కర్, ఏఎన్ఎంలు స్వప్న, అనురాధ, వజ్రమ్మ, ఎల్‌టి కృష్ణ, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ ఎంపిగా అరుణ్ కుమార్‌ను గెలిపించుకుందాం

### ఆదివాసీ ఉద్యమ నేత బోదిబోయిన సురేష్

**వాజేడు, మార్చి 14, ప్రభాతవార్త:** మహబూబాబాద్ ఎంపి స్థానంలో ఆదివాసీ యువ నేత డా. మైపత్ అరుణ్ కుమార్‌ను గెలిపించుకుందామని ఆదివాసీ ఉద్యమనేత బోదె బోయిన సురేష్ పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఆదివాసీ సమాజాన్ని పరిగణలోకి తీసుకోకుండా అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు లంబాడీలకే సీట్లు కేటాయించిన తరుణంలో 4 లక్షల పై చిలుకు ఆదివాసీ ఓట్లు కలిగిన ఓదివాసీ సమాజాన్ని అవమాన పరచడమేనని అన్నారు. మహబూబాబాద్ ఎంపి పరిధిలో భద్రాచలం, ములుగు, పినపాక, ఇల్లందు నియోజకవర్గాలలో ఆదివాసీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ రాజకీయ పార్టీలు లంబాడీలపై ప్రేమ చూపిస్తున్నాయని అన్నారు. ఆదివాసీలకు జరుగుతున్న ఆన్యాయాలపై నిత్యం పోరాటం చేస్తూ దేశ వ్యాప్తంగా అదివాసీలతో సంబంధాలు కలిగి ఉద్యమంలో 43 కేసులున్న డా.మైపతి అరుణ్ కుమార్‌ని ఆదివాసీ సమాజం గెలిపించుకోవాలని ఆయన కోరారు.



# కార్మికుల శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలి

**-మంత్రికి వినతినందించిన బొగ్గు గనుల కార్మికులు**

*మల్హర్‌రావు, మార్చి 14, ప్రభాతవార్త*

మండలకేంద్రమైన తాడిచర్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబును స్థానికంగా ఉపరితల బొగ్గు గనుల్లో విధులు నిర్వహించే కార్మికులు కేసారపు సురేందర్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో భూఉపరితల బొగ్గు గనులను సింగరేణి కాలరీస్ కంపెనీ ఆధీనంలో నిర్వహించే ఉపరితల బొగ్గు గనుల్లో కార్మికులకు రోజువారి మస్టర్‌కు రూ.2000నుండి రూ.3000వరకు వేతనం చెల్లిస్తుంటే స్థానికంగా ఏఎమ్మార్ కంపెనీలో పనిచేస్తున్న ఆపరేటర్‌లకు రోజు మస్టర్‌కు అనగా ఎనిమిది గంటల పికి రూ.750వేతనం మాత్రమే చెల్లిస్తున్నారని, దానివల్ల అందులో విధులు నిర్వహిస్తున్న కార్మి కుల శ్రమ దోపిడికి గురవు తున్నారని అన్నారు. తెలంగాణకు ఆనుకొని ఉన్న సరిహద్దు రాష్ట్రా లలో రోజువారి వేతనం రూ.1500 చెల్లిస్తు న్నారని, మన రాష్ట్రంలో మాత్రం సగానికి సగం వేతనం చెల్లిస్తు న్నారని, అలాగే వర్క్‌మాన్ జీతం తెలంగాణలో రూ.480 మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. ఉద్యమ సమయంలో మైనింగ్ ఓపెనింగ్ సమయంలో చెప్పినట్లు స్థానికులకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు కలిపించాలని, సమాన పనికి సమాన వేతనం అనే చట్టం జీఓ 22ప్రకారం టెండర్ వేశారన్నారు. జీఓ 22ప్రకారం సాలరీ ఇస్తాం అని ఒప్పుకున్నారు కానీ దానిని అధికారులు పట్టించుకోవడం లేదని, గనుల నుంచి వచ్చే దుమ్ముధూళి ద్వారా అనారోగ్యానికి గురైన పట్టించుకునే నాధుడే లేదని, ఎవరికి వారే ప్రైవేటు



వైద్యశాలల్లో వేల రూపాయలు వెచ్చించి వైద్యం చేయించుకోవాల్సి వస్తుందని అన్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పించి, పని భద్రత కల్పించి, మెడికల్ రీయింబర్స్‌మెంట్స్, జీతాలు పెంచాలని మంత్రికి విన్నవించారు. కార్యక్రమంలో మేడ అశోక్, రవికిరణ్, జె.ప్రశాంత్, బూడిద నరేష్, బూర్ల రాజు, విష్ణువర్ధన్, ఇందారపు వెంకటేష్, తరుణ్, రాకేష్, భూమయ్య, కుమార్, మేనం నరేష్, అనసూరి చంద్రమౌళి, సుమారు 50మంది ప్రయివేటు కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

# అధికారులు అంకిత భావంతో పనిచేయాలి

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*పరకాల, మార్చి 14, ప్రభాతవార్త*

ప్రజా సమస్యల పరిష్కరంలో ప్రభుత్వ అధికారులు అంకిత భావంతో పనిచేయాలని, నిర్లక్ష్యం వహించవద్దని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పరకాల నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్, ఎంపిడివో, ఎంపివో, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వచ్చే వేసవి దృష్ట్యా గ్రామాలలో నీటి ఎద్దడిని నివారణకు చేపట్టాల్సి న చర్యలు ప్రజల ఇబ్బందుల పరిష్కారానికి చేపట్టాల్సి న చర్యలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. గ్రామాల వారిగా అభివృద్ధి పనులు జరిగిన తీరు గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను ప్రజా సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ అధికారులు అంకిత భావంతో పనిచేయాలని నిర్లక్ష్యం వహించవద్దని వచ్చే వేసవి దృష్ట్యా గ్రామాలలో ప్రజలు త్రాగునీటి సమస్యను ఎదుర్కోకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని అందుకు అవసరమైన నిధులు ఇప్పటికే 2 కోట్ల 14లక్షల 80వేల రూపాయలు మంజూరి తీసుకురావడం అట్టి పనులు తర్వగా ఊర్తి చేసి



ప్రజల ఇబ్బందులను తీర్చాలని అధికారులను ఆదేశించారు. తాను బలంగా నమ్మేది అధికారులను మాత్రమేనని ఎగ్జిక్యూటివ్ లెజిస్లేటీవ్ వ్యవస్థ సక్రమంగా పనిచేసినప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు ప్రతి రోజు గ్రామాల్లో ఉండి ప్రజల ఇబ్బందులు తెలుసుకొని పరిష్కారం దిశగా ప్రయత్నించాలని నిర్లక్ష్యం చేస్తే తాను ఉపేక్షించేది లేదని అవసరమైతే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తక్కళ్లపల్లి స్వర్ణలత, తహసీల్దార్‌లు, ఎంపిడివోలు, ఎంపివోలు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**-తొర్రూరు డిఎస్పి సురేష్**

*మరిపెడ, మార్చి14,ప్రభాతవార్త*



అక్రమ వ్యాపారాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసు కుంటా మని తొర్రూరు డిఎస్పి సురేష్ హెచ్చ రించారు. గురువారం మరిపెడ పోలీస్ స్టేషన్‌లో గంజాయి వ్యాపారానికి సంబం దించిన వివరాలను వెల్లడిస్తూ మరిపెడ ఎస్సై తాహెర్‌బాబా తన సిబ్బందితో మున్సిపాలిటి కేంద్రంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని పట్టుకొని విచారించి వారి వద్ద నుండి రూ.2.50లక్షల విలువ చేసే 10.5కేజిల ఎండు గంజాయి స్వాదీనం చేసకున్నట్లు తెలిపారు. బైక్‌ను కూడా స్వాదీనం చేసుకున్నామన్నారు. మండలంలోని వీరారం శివారు దుబ్బతండాకు చెందిన బానోత్ బావ్‌సింగ్, ఖమ్మం జిల్లా ముస్తఫా నగర్‌కు చెందిన బత్తుల వెంకటేష్ ఆటో డ్రైవర్ నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామన్నారు. మాదక ద్రవ్యాల కేసులలో ఉన్న నిందితులపై పీడియాక్ట్ పెట్టబడునని హెచ్చరించారు. అక్రమ రవాణాకు పాల్పడతున్న వారి వివరాలను పోలీసులకు తెలుపాలని చెప్పిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన మరిపెడ సిఐ, ఎస్సై, సిరోలు ఎస్సై, మరిపెడ పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

# డియంహెచ్‌వోగా బాధ్యతలు స్వీకరించిన బి.కళావతిబాయి

*మహబూబాబాద్,మార్చి14,ప్రభాతవార్త*



మహబూబాబాద్ డియంహెచ్‌వోగా గురువారం డాక్టర్ బి.కళావతిబాయి బాధ్య తలు స్వీకరించారు. గతంలో సూర్యాపేట జిల్లా జనరల్ ఆసుపత్రిలో సివిల్ సర్జన్ రెసిడెన్షియల్ మెడికల్ ఆఫిసర్‌గా విధులు నిర్వహించి బదిలీపై మహబూబాబాద్‌కు వచ్చారు. బాధ్యోతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్‌ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# నూతన డియంహెచ్‌వోను కలసిన కార్యాలయ ఉద్యోగులు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి14,ప్రభాతవార్త*



మహబూ బాబాద్ జిల్లా డియంహెచ్‌వోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బి.కళావతిబాయిని గురువారం ఎన్.హెచ్.ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుక్మొద్దిన్ ఉద్యోగులతో కలసి మర్యాదపూర్వకంగా కలశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డియంహెచ్‌వోను సత్కరించిన వారిలో ఎవో వసంత, డిపిసి నిలీమ, డిడియం సౌమిత్, డివో శ్రీనివాస్, ఉమాకర్, అరుణ్, రాజ్ కుమార్‌లు ఉన్నారు.

# మినీ పార్క్ ప్రారంభం

*మహబూబాబాద్,మార్చి14,ప్రభాతవార్త*



మున్సిపాలిటి పరిధిలోని 22వ వార్డు కొండపల్లి గోపాల రావు నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన మినీ పార్కును గురు వారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ప్రారం భించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూ బాబాద్ పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. గత పదేండ్లలో మున్సిపాలిటి అభివృద్ధికి నోచుకోక వెనకబడిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్సిపాలిటిని వైభవోపేతంగా తీర్చిదిద్దుతామన్నారు. అదేవిధంగా వేసవి సీజన్ వచ్చినందున త్రాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక నిధులు కేటాయించి బోర్లను వేయించి త్రాగునీటి సమస్య లేకుండా శాశ్వత చూస్తామ న్నారు. కాలనీవాసులు మినీ పార్కులో పిల్లలు ఆడుకునే సామాగ్రిని మంజూరు చేయాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ బడ్జెట్ కింద పిల్లలు ఆడుకునే సామాగ్రిని మంజూరు చేసే విధంగా చూడాలని మున్సిపల్ డిఈకి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ అజయ్‌సారథి, డిఈ ఉపేందర్, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# అంతులేని హామిలిచ్చి అధికారంలోకి వచ్చారు

*మొదటి పేజి తరువాయి :*

గత ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన హామిలన్ని అమలు పరుచాలని మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో అంతులేని హామిలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో చెరువులన్ని జలకళతో పొంగి



పొర్లేవని ఈరోజు ఆకేరు, పాలేరు వాగులు పూర్తిగా ఎండిపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు నన్ను గెలిపిస్తే ప్రజలకు అండగా ఉంటూ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగడుతానన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్‌నాయక్, రైతుసమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు రవి, నాయకులు సురేష్, వంశీ, రవీందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, రమేష్‌రెడ్డి, వెంకన్న, రమేష్, వీరస్వామి, ఎంపిటిసిలు మధు, నాయకి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సెక్టోరియల్ అధికారుల విధులు సమర్ధవంతంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో సెక్టోరియల్ అధికారులు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశమందిరంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని సెక్టోరియల్ అధికారలకు ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్ ఎన్నికల విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎన్నికల నిర్వహణను పకడ్బందీగా చేట్టాలని కలెక్టర్ సెక్టోరియల్ అధికారులను ఆదేశించారు. రూట్‌మ్యాప్‌లను ఏర్పాటుచేసుకోవాలని, విదులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సెక్టోరల్ అధికారుల పరిధిలో ఉన్న పోలింగ్‌కేంద్రాలను తనిఖీ చేయాలని, ఎన్నికల నిబంధనల మేరకు వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మకమైన ప్రాంతాలను ముందుగా గుర్తించి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణను అందరూ బాధ్యతా యుతంగా పనిచేయాలన్నారు. సోషల్ మీడియాలలో అసత్య ప్రచారాలు, తప్పుడు సమాచారం ఇవ్వకుండా



జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణను అందరూ బాధ్యతా యుతంగా పనిచేయాలన్నారు. సోషల్ మీడియాలలో అసత్యప్రచారాలు, తప్పుడు సమాచారం ఇవ్వకుండా జాగ్రత్తగా వ్యవహ రించాలన్నారు. పోలింగ్‌కేంద్రాల వద్ద, ఈవీఎంల తరలింపులలో ఆర్మ్యూడ్‌ఫోర్స్ తదితర పోలీసు విభాగాల సిబ్బంది సహకారం తీసుకోవాలన్నారు. ప్రతీ ఒక్క ఉద్యోగి మోడల్ ఆఫ్ కండక్ట్ కిందకు వస్తారని అందుకు అనుగుణంగా ఎన్నికల సంఘం సూచనలు, ఆదేశాల మేరకు అందరూ విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి ఫలితాలు ప్రకటించే వరకు ప్రతీ పనిలోనూ సెక్టోరియల్ అధికారుల పాత్ర ప్రధానమైనదిగా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, డీసీపీ సీతారాం, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, జిల్లా సెక్టోరల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

హన్మకొండ 9 మరియు 10వ డివిజన్ అమృత థియేటర్ లైన్‌లో 45 లక్షల అభివృద్ధి నిధులతో సిసి రోడ్డు మరియు 8వ డివిజన్‌లో 45లక్షలతో ఏనుగలగడ్డ నుండి ఇందిరా నగర్ వరకు పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుబడిందని అన్నారు. వారు కేవలం ప్రచారా ఆర్భాటాలకే తప్ప అభివృద్ధి జరగ లేదని అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గ ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీ ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి చొరవతో అభివృద్ధి



చేపట్టడం జరుగుతుందని ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. స్మార్ట్ సీటి నిధులతో మరియు కుడా నిధులు తీసుకు వచ్చి వరంగల్ పశ్చిమ నియోజక అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ పుప్పాల ప్రభాకర్ నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోతుల శ్రీనివాస్, చీకటి శారదా ఆనంద్, సీనియర్ నాయకులు బంక సరళ, సాంబరాజు రాజుకుమార్, బాబా ఖాదర్ అలీ, డివిజన్ అధ్యక్షులు ఎస్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

*మొదటి పేజి తరువాయి :*

గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాలులో 10వ తరగతి పరీక్షలు నిర్వహణపై ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 20 పరీక్షా కేంద్రాలలో 11 మండాలలకు చెందిన 3547 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుండి మద్యాహ్నం 12.30 వరకు జరుగుతాయని చెప్పారు. విద్యార్థులను ఒక గంట ముందు నుండే పరీక్షా కేంద్రానలకు అనుమతిస్తారని చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లపై సంబంధించిన అధికారులు ధృవీకరణ నివేదికలు అందచేయాలని తెలిపారు. 20 పరీక్షా కేంద్రాలకుగాను 20 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 20 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 20 మంది సిట్టింగ్ స్క్వాడ్లను నియమించామని అలాగే 200 మంది ఇన్వి జిలేటర్లు పరీక్షలలో విధులు నిర్వహించ నున్నారని చెప్పారు. ముగ్గురు సెంటర్ కస్టోడియన్లు, ఇద్దరు రూట్ ఆఫీసర్లు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ద వహించాలని ప్రారంభం నుండి ముగిసే వరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షకు గైర్హాజరైన విద్యార్థుల వివరాలు అందజేయాలని



చెప్పారు. ప్రశ్న జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలలో భద్రత నడుమ తరలించాలని చెప్పారు. పరీక్ష కేంద్రాలలో నిరంతరాయ విద్యుత్ సరఫరా సురక్షిత మంచినీరు అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలో పారిశుద్యం కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేపించాలని చెప్పారు. పరీక్ష కేంద్రాలలో విధులు నిర్వహించే ఉద్యోగులు సిబ్బందికి సైతం సెల్ ఫోన్లు, వాచీలు ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిక్యూలేటర్ తీసుకెళ్లడానికి అనుమతి లేనందున నిశిత పరిశీలన తదుపరి మాత్రమే ఇన్విజిలేటర్‌లను విద్యార్థులను పరీక్ష కేంద్రాల లోపలకి అనుమంతిచాలని చెప్పారు. తనిఖీకి వచ్చే అధికారులను సైతం సెల్ ఫోన్‌కు అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల లోపలికి సెల్ ఫోను అనుమతించడం వల్ల ఫోటో తీసి ప్రశ్నపత్రాలను లీక్ చేసే అవకాశం ఉంటుందని తద్వారా ఎందరో విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు పాటించాల్సి న నియమ, నిబంధనల గురించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ముందస్తు ఏర్పాట్లు పరిశీలన తర్వాత ఇన్విజిలేటర్ ధ్రువీకరణ పత్రం అందజేయాలని తెలిపారు. ఏదైన సమస్య ఉంటే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రావాలని చిన్న పెద్ద సమస్య అయినా సంబంధిత గ్రూపులో పోస్ట్ చేయాలని ప్రతి పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అదనపు బస్సులు ఏర్పాటు చేసి పరీక్షలు రాసే విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని పరీక్ష కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలులో ఉంచాలని సమీపం లోని జిరాక్స్ కేంద్రాలను మూపి వేయాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షల ప్రశాంతంగా పకడ్బందిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పరీక్షలు నిర్వహణలో ఇన్విజిలేటర్లు సి.ఎస్ ల యొక్క పాత్ర అత్యంత ముఖ్యమైనదని సి.ఎస్‌లు మినిట్‌టూ మినిట్స్ లాక్ బుక్కు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాం కుమర్, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, ఎంఈఓలు ఏఎంఎంఓపాల్గొన్నారు.




# ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ధరణి క్రింద స్వీకరించిన పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా రెవెన్యూ అధికారులను . గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమంపై అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జనగామ డివిజన్‌లో 3173, ఘన్‌పూర్ డివిజన్‌లో 1184 మొత్తం 4357దరఖాస్తులు ఉండగా జనగామలో 2384, ఘన్‌పూర్లఓ 1059దరఖాస్తులు పరిశీలించడం జరిగిందని వివరించారు. మిగిలిన 914దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధి కారులు ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను పరిగణలోకి తీసుకోవాలని తహసీల్దార్ ద్వారా అందిన నివేదికను ఆర్డీవోలు పరిశీలించి తుది నివేదికను ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# నరగ ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**నాయిని**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



నగర ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం హన్మకొండ 57వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హన్మకొండ 57వ డివిజన్‌లో గాంధీనగర్ నుండి అశోకకాలనీ వరకు వరకు 7లక్షల నిధులతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి కుటుంబడిందని అన్నారు. వారు కేవలం ప్రచార ఆర్భాటాలకే తప్ప అభివృద్ధి జరగలేదని అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బంక సతీష్ యాదవ్, కార్పొరేటర్ నల్ల స్వరూప సుధాకర్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, సీనియర్ నాయకులు మండల సమ్మయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం సహాయనిధి చెక్కును పంపిణి చేసిన ఎమ్మెల్యే

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

హన్మకొండలోని ఐదవ డివిజన్ దాసరివాడకు చెందిన మహమ్మద్ ఆసీఫ్ అనారోగ్యంతో నీమ్స్ హాస్పిటల్‌లో చిక్సి నిమిత్తం చేరగా అతని వైద్యం కోసం రూ.60వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కును పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి గురువారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి పాల్గొన్నారు.

జనగామ వార్త



# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు

**- డీఐఈవో బైరి శ్రీనివాస్**

*జనగామ టౌన్, మార్చి14 ప్రభాతవార్త :* జనగామ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు గురువారంతో ముగిసినట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. ఈరోజు జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 3590మంది విద్యార్థులు హాజరైనట్లు శ్రీనివాస్ తెలిపారు. 18పరీక్షా కేంద్రాలలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ప్రారంభం కాగా, గురువారం జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా పరీక్షలకు 3590మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 18పరీక్షా కేంద్రాలకు హాజరు కావాల్సిన జనరల్ విద్యార్థుల సంఖ్య 3205ఉండగా 3148మంది విద్యార్థులు మాత్రం హాజరయ్యారని, 57మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఒకేషనల్ పరీక్షలకు 458మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 442మంది విద్యార్థులు హాజరు కాగా, 16మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు సంబంధించి 3663మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 3590మంది విద్యార్థులు హాజరు కాగా, 73మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 98.01శాతం మంది హాజరైనట్లు తెలిపారు. గురువారం పరీక్షలకు డీఐఈవో బైరి శ్రీనివాస్ జనగామలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తేజస్వీ జూనియర్‌కాలేజీ, ప్రెస్టన్ జూనియర్ కాలేజీ, జనగామ ఏబీవీ ఎ అండ్ బి కళాశాలలను సందర్శించారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ సభ్యులు టీఎస్ డబ్ల్యు ఆర్‌జేసీ పాలకుర్తి, ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ, జనగామ కళాశాలలను సందర్శించారు. ఈసందర్భంగా డీఐఈవో బైరి శ్రీనివాస్‌తోపాటు డీఈసీ సభ్యులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ జనరల్ స్ట్రీమ్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని తెలిపారు. పరీక్షలకు సహకరించిన జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లకు, అబ్జర్వర్లకు, అడిషనల్ కస్టోడియన్స్‌లకు, చీఫ్ సూపరింటెండెంట్‌లకు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు, అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్‌లకు, కస్టోడియన్లకు, ఫ్లయింగ్, సిట్టింగ్‌స్క్వాడ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## శ్రీజీడికల్ వీరాచల సీతారామచంద్రస్వామి దేవస్థానం నూతన కమిటీ

*లింగాలఘణపురం, మార్చి14 ప్రభాతవార్త :*



జీడికల్ వీరచల శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం నూతన కమిటీని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు నియమించినట్లు తెలిపారు. దేవస్థానం చైర్మన్‌గా ఏలే నర్సింహులు(మూర్తి), ధర్మకర్తలుగా కొల్లూరి శివకుమార్, మంద శ్రీధర్‌రెడ్డి, కూకట్ల రాజు, మన్నె యాదవరెడ్డినడ, గునిగంటి చంద్రశేఖర్, మొటికె శ్రీశైలం, మారబోయిన ఉప్పలయ్య, కొండబోయి సంపత్, బస్వగాని నరేష్, కత్తుల శ్రీనివాస్‌రెడ్డినడ, కడకంచి లక్ష్మీ, సావిళ సోమయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ఎండిన పంటలతో కర్షకుడు విలవిల

*తరిగొప్పుల, మార్చి14 ప్రభాతవార్త :*



అధిక ఎండల తీవ్రతకు మండలకేంద్రంలోని కొత్త తండా, మాన్సింగ్‌తండా, తరిగొప్పుల పరిసర గ్రామాలలో పంటలు ఎండిపోతుండడంతో అన్నదాత కుదేలవుతున్నాడు. పంటలపై పెట్టుకున్న ఆశలు అడియాశలయ్యాయని చెమ్మగిల్లుతున్నాడు. మాన్సింగ్‌తండా గ్రామానికి చెందిన కత్తుల కొమురయ్య అనే రైతు యాసంగి రెండు ఎకరాల్లో మొక్కజొన్న, రెండు ఎకరాలు వరిపంట వేశానని, ఇంతకుముందు రెండుబోరుబావులు ఉండగా వట్టిపోవడంతో ఇటీవల ఇంకో బోర్ వేయగా నీళ్ల విఫలం అయ్యాయని, ఏమిచేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక సతమతమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. రైతుల గోస అర్థం చేసుకొని దీనిపై సంబంధిత అధికారులు చొరవ తీసుకుని చెరువులు, కుంటలు గోదావరి నీటితో నింపి భూగర్భజలాలు పెరిగేలా చూడాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

## ఎండిన పంటలను సందర్శించిన సీపీఐ

*లింగాలఘణపురం, మార్చి14 ప్రభాతవార్త :*



మండలం లోని కుందరం గ్రామంలో సీపీఐ పార్టీ మండల కార్యదర్శి రావుల సదానందం ఆధ్వర్యంలో గురు వారం ఎండి పోయిన పంటలను సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భజలాలు అడుగంటి బోరుబావులు ఎండిపోయాయని, పంటలకు పెట్టుబడి పెట్టి అప్పులు చేసి పంటల మీద ఆశపడి చేతికొచ్చిన పంటలు ఎండిపోతుంటే రైతన్నలు అనేక ఇబ్బందులకు గురవుతున్నార్నారు. ఎండిపోయిన పంటలకు ఎకరానికి రూ.10వేలు నష్టపరిహారం అందించి ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా నవాబుపేట రిజర్వాయర్‌లో నీళ్లతో నింపి చుట్టుపక్క గ్రామాల్లో చెరువులు, కుంటలు నింపాలని డిమాండ్‌చేశారు. యాకన్న, నాగరాజు, యాదగిరి, సాయికుమార్, నరసింహ, రామ్, నాయక్, శేఖర్, యాదయ్య, లక్ష్మీనారాయణ, నర్సయ్య, సతీష్, జహీర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎంపీటీసీ

*రఘునాథపల్లి, మార్చి14 ప్రభాతవార్త :*



మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌పార్టీ ఎంపీటీసీ కేమిడి రమ్యరాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం కంచనపల్లి గ్రామంలో కురుమ సంక్షేమ భవనం కోసం ప్రభుత్వం కేటాయించిన ఐదులక్షల రూపాయల నిధులతో నిర్మించ తలపెట్టిన కురుమ సంక్షేమ భవనానికి స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన కంచనపల్లి ఎంపీటీసీ కేమిడిరమ్య రాజుతోపాటు సుమారు యాభై మంది కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎంపీటీసీ రమ్యరాజుకు సింగపురం ఇందిర కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని, దీంతో పెద్దఎత్తున పలువురు కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు కోళ్లరవిగౌడ్, జిల్లా నాయకులు జగదీష్‌చందర్‌రెడ్డినడ, గాదెరమేష్, ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్, యూత్ మండల అధ్యక్షులు గొల్లూరి పృథ్వి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలల కథల పుస్తకావిష్కరణ

*బచ్చన్నపేట, మార్చి14 ప్రభాతవార్త :* మండలకేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు రచించిన గులాబీలు ఆదర్శ బాలల కథలు పుస్తకావిష్కరణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానాచార్యులు కె.కృష్ణవేణి అధ్యక్షత వహించగా జనగామ డీఈవో కె.రాము ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎంఓ బి.శ్రీనివాస్ ఏఎస్ఓ పి.రమేష్, జనగామ జిల్లా పరీక్షల విభాగం కార్యదర్శి రామరాజు, జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల బచ్చన్నపేట పాఠశాల సముదాయ ప్రధానాచార్యులు ఎన్.వేణు, తెలంగాణ ఆదర్శ పాఠశాల బచనచన్నపేట ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఇసుక ట్రాక్టర్లకు జీపీఎస్ పెట్టాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ఇసుక ట్రాక్టర్లకు జీపీఎస్ ఏర్పాటు చేయాలని తద్వారా ఇసుక అక్రమ రవాణాను అరికట్టవచ్చునని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. గురువారం చెన్నూర్ రిజర్వాయర్‌కు కావాల్సిన ఇసుక మంజూరుకు జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో పాల్గొని సంబంధిత అధికారులతో పనులను సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు జీపీఎస్ వినియోగించాలన్నారు. దేవరుప్పుల మండలం రంబోజీ గూడెంవద్ద చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణ పనులకు ఇసుక కేటాయింపులకు గాను చర్యలు తీసుకోవాలని మైనింగ్ అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు తనిఖీలు చేపట్టాలన్నారు. అవసరమైతే ఫెనాల్టీలు విధించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ఏడీ మైన్స్ జగన్మోహన్‌రెడ్డి, గ్రౌండ్‌వాటర్ అధికారి శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



*చిల్పూర్, మార్చి14 ప్రభాతవార్త :* చిల్పూర్ మండలకేంద్రంలో శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండాసురేఖకు ఆహ్వానం అందించారు. ఈ మేరకు ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, ప్రధానార్చకులు శ్రీరంగాచార్యులు, ముఖ్య అర్చకులు బ్రహ్మణపల్లి రవీందర్‌శర్మ, సముద్రాల కృష్ణమాచారునయులు, రవీందర్ శర్మ గురువారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. అర్చకులు వేదమంత్రోచ్ఛరణల నడుమ స్వామివారి వస్త్రం, అమ్మవారి చీర ప్రసాదాలను మంత్రికి అందచేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను మంత్రి కొండాసురేఖ ఆవిష్కరించారు. ఈనెల 16నుంచి 24వ తేదీ వరకు శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పూలే గ్రంథాలయం ప్రారంభం

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త

నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూలే గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే వర్ధంతి వారోత్సవాన్ని పురస్కరించుకొని లీడ్ చిల్డ్రన్ లైబ్రరీ, గ్రామస్తుల సహకారంతో పూలే గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. నర్సంపేట పట్టణానికి చెందిన లీడ్ చిల్డ్రన్ గ్రంథాలయ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, జడ్పిఎస్ఎస్ ఇటుకాలపల్లి మొదటి బ్యాచ్ టాపరన నాంపల్లి మురళీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దాతల సహకారంతో నిర్మించిన గదులలో వీరి చేతుల మీదుగా లైబ్రరీని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి



ముఖ్య అతిథి మురళీధర్ మాట్లాడుతూ రానున్న పదో తరగతి పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. విద్యార్థులు హార్డ్ వర్క్ మాత్రమే కాకుండా స్మార్ట్ వర్క్‌పై కూడా దృష్టి పెట్టాలన్నారు. గత ఇరవై ఏండ్లలో పాఠశాలలో జరిగిన మార్పులను వివరించారు. ప్రైవేటు పాఠశాలకు ధీటుగా నడుపుతున్నారని అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. ఎలాంటి గడ్డు పరిస్థితులు ఎదురైనా తట్టుకోవాలని, క్షణికావేశాలకు లోనుకాకుండా బాధ్యతగా నడుచుకోవాలని సూచించారు. మరో ముఖ్య అతిథి రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎవరైనా గొప్ప స్థానానికి చేరుకున్నారంటే వారంతా మంచి పాఠకులై ఉంటారన్నారు. అందరూ చిప్కో ఉద్యమస్ఫూర్తితో హగ్‌ఏ బుక్‌అని సెల్ ఫోన్లు కాకుండా పుస్తకాలను ఉపయోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, సుధాకర్, ఫాతిమా, ప్రభాకర్, కుమరస్వామి, రవీందర్‌య, రఘుపతి, రాములు, మహేందర్, శ్రీనివాస్, రత్నమాల తాజోద్దీన్‌లు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చేయ్యాలి

దుగ్గొండి, మార్చి 14, ప్రభాతవార్త



వేసవి కాలంలో నీటి సమస్యలు లేకుండా చేయాలని ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మౌనిక అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులలో నీటి సమస్యపైన సమావేశం జరిగింది. 34 గ్రామాల్లో ఎన్ని బోరుబావులు పనిచేస్తున్నాయి. ఏ గ్రామంలో నీటి సమస్య ఉంది. తెలుసుకోవాలన్నారు. వెంటనే పరిష్కరించే విధంగా చేయాలన్నారు. ఎన్ని ట్యాంకులు ఉన్నాయి. మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయా తెలుసుకోవాలన్నారు. పైప్‌లైన్ల లీకేజి, గేటువాల్స్ ఎన్ని ఉన్నాయి. సక్రమంగా పనిచేస్తున్నారా తెలుసుకోవాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డా.అరుందతి, ఏంపివో శ్రీధర్‌గౌడ్, ఎంపిటిసిలు, పిండికుమారస్వామి, కొంగ అరుణరవి, మాలోతు చంద్రునాయక్, బండి జగన్నాథం, కొల్లూరి విజయమోహన్‌రావు, సొసైటి చైర్మన్లు మైపాల్‌రెడ్డి, సుకినె రాజేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వైనాల రాజు, వినోద్‌కుమార్, సతీష్, ఎస్‌కే.యాస్మిన్, వాణి,కవిత, స్రవంతి, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి ఇష్టంతో చదువుతే ఉత్తమ ఫలితాలు

**-విద్యార్థులు నూతన పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి**

**-కంప్యూటర్ సిస్టమ్ ప్రింటర్ సౌండ్ బాక్సులు బహుకరణ**

దుగ్గొండి, మార్చి 13, ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదువుతే ఉత్తమ ఫలితాలు వస్తాయని బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి యం.ఆనంద్ కుమార్ అన్నారు. మండలంలోని లక్ష్మీపురం పాఠశాలకు బెస్ట్ రన్నర్స్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో గురువారం కంప్యూటర్ సిస్టమ్, ప్రింటర్, సైండ్ బాక్సులను బహెకరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుతే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ఇలాంటి స్వచ్ఛంధ సంస్థలను నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ స్వచ్ఛంధ సంస్థ నిరుపేద విద్యార్థులకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందిస్తుందన్నారు. కాగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రవికిరణ్ పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు స్కేల్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్, ఎం.రమేష్, వీరేశలింగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, హెచ్‌ఎం స్వప్న, ఉపాధ్యాయులు మధుమోహన్, సీతారాంరెడ్డి, రవినందన్ కుమార్, ఆనంద్ కుమార్, సుమలత తదితరులు పాల్గొన్నారు.



## వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాల బహిరంగ వేలం

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త

జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ నాగేందర్ ఆదేశాల మేకు ఏఈఎస్ మురళీధర్ సమక్షంలో శుక్రవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనముల బహిరంగ వేలం నిర్వహించబడుతుంది అని నర్సంపేట ఎక్సైజ్ సీఐ ఆర్.నరేష్ రెడ్డి తెలిపారు. కావున ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేలో ఉదయం 9 గంటలకు హాజరు కావలసి ఉంటుంది అని ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ తెలియజేశారు.

## వాణిజ్యశాస్త్ర విభాగంలో సర్వీసెస్ మార్కెటింగ్‌పై సర్టిఫికేట్ కోర్సు ప్రారంభం

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త




కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగంలో సర్వీసెస్ మార్కెటింగ్‌పై సర్టిఫికెట్ కోర్సు కళాశాల ప్రిన్సిపాల్ డా.మల్లం నవీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సర్టిఫికెట్ కోర్సుల ద్వారా విద్యార్థులకు నిర్దేశించిన పాఠ్యముషాలతో పాటు మార్కెట్‌లో సంభవిస్తున్న నూతన విషయాలు తెలుసుకోవడానికి ఉపయోగ పడుతుందని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో సేవ రంగం చాలా ఆధిపత్యంలో ఉందని తెలుపుతూ దీనీని దృష్టిలో పెట్టుకొని వాణిజ్య శాస్త్రం విభాగం వారు సర్వీసెస్ మార్కెటింగ్ సర్టిఫికేట్ కోర్సు ప్రారంభించారని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో సేవా రంగం చాలా ఆదిపత్యంలో ఉందని తెలుపుతూ దీనిని దృష్టిలో పెట్టుకొని వాణిజ్య శాస్త్రం వారు సర్వీసెస్ మర్కెటింగ్‌పై సర్టిఫికేట్ కోర్సు ప్రారంభించారని తెలిపారు. ఇదే విధంగా మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని కళాశాలలోని అన్ని విభాగాలలో సర్టిఫికేట్ కోర్సెస్ అందిస్తామని తెలిపారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.ఏ.శ్రీనాథ్, పరీక్షల నియంత్రాణాధికారి డా.ఐ.శివనాగశ్రీను, డా.వీ.పూర్ణచందర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రంగాయ చెరువు నుంచి మాధన్నపేట చెరువుకు నీటి తరలింపుకు కసరత్తు

**-అధికారులతో పాటు సందర్శించిన కాంగ్రెస్ నాయకుడు రవీందర్ రావు**

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త

మండలంలోని మాదన్నపేట చెరువులోకి నల్లబెల్లి మండలం రంగాయ చెరువు నుంచి సాగునీటిని రప్పించేందుకు గురువారం నీటిపారుదల శాఖ అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్ రావు పర్యవేక్షించారు. వివరాల్లోకి వెళితే రబీ సీజన్‌లో మాదన్నపేట చెరువు కింద రైతులు అనాధికారికంగా ఆయకట్టు పెంచి ఎక్కువ ఎకరాలలో వరి సాగు చేయడం, ఎండలు విపరీతంగా పెరగడం నీటి ఆవిరి అవుతున్న దృష్ట్యా పంటలకు సరిపడా నీరు అందుతుందో లేదో అని అనుమానంతో ఆయకట్టు రైతులు



స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలవగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రవీందర్ రావు నీటి పారుదల శాఖ ఎస్‌సి.వెంకటేశ్వర్ రావు, బిఈలు గిరిప్రసాద్, రవి, నల్లబెల్లి ఏఈ పవిత్రతో పాటు రైతులను వెంటపెట్టుకొని రంగాయ చెరువు పరిశీలించారు. చెరువు నీటి మట్టం 17 ఫీట్లు కాగా ప్రస్తుతం 15 ఫీట్లు ఉన్నాయి. దేవాదుల నుంచి రంగాయ చెరువుకు పాకాలకు పైప్‌లైన్ల ద్వారా వస్తున్నందున రంగాయ చెరువులో 15 ఫీట్ల నీటి మట్టాన్ని అదే లేవల్‌గా ఉండేటట్లు చూసి దేవాదుల పైపులైన్ల నుంచి వచ్చే నీటిని తూముల ద్వారా మదన్నపేట చెరువులోకి తరలించేందుకు నిర్ణయించారు. ఇందుకు రంగాయ చెరువు ఆయకట్టు రైతులను ఒప్పించి నీటి తరలింపుకు ప్రయత్నం చేస్తున్నామని రెండు మూడు రోజుల్లో మాదన్నపేట చెరువులోకి నీరు వచ్చేటట్లు చేస్తామని రవీందర్ తెలిపారు. తమ బాధను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయిన వెంటనే స్పందించి అధికారులకు అప్రమత్తం చేసి నీటిని తరలించేందుకు ప్రయత్నం చేపట్టినందుకు రైతులు సంతోషాన్ని వెల్లబుచ్చారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

నెక్కొండ, మార్చి 14, ప్రభాతవార్త



నెక్కొండ పట్టణ కేంద్రానికి చెందిన తోట వీరయ్య అనారోగ్యంతో మృతి చెందగా నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయనతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల నాయకులు ఈదునూరి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ధ్యేయం

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



టేకుమట్ల మార్చి 14, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మారుమూల గ్రామాల అభివృద్దె లక్ష్యంగా పని చేస్తుందని భూపాలపల్లి శాసనసభ ్యలు గండ్ర సత్యనారాయణరావు గురువారం అన్నారు. ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు విచ్చేసి మండలంలోని వెల్లంపల్లి సుబ్బక్కపల్లి సోమనపల్లి గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోయిన చెరువులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు వైనాల రవీందర్, తిప్పిరెడ్డి, కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ ఉమ్మడి చిట్యాల మండల మాజీ వైస్ ఎంపిపి సట్ల కొమురయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, ఆరేపల్లి మాజీ సర్పంచ్ గజ్జి సుజాత రమేష్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు తిరుమల క్రాంతి గౌడ్ దుబ్యాల మాజీ ఎంపిటిసి సభ్యులు పోలు దాసరి రాజేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట గట్టయ్య, కుర్రె ప్రభాకర్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి స్నేహితుల చేయూత

గణపురం, మార్చి 14, ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన మండ దుర్గయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుమారుడి స్నేహితులు వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. ఈసందర్భంగా మండ కరుణాకర్‌ను చిన్ననాటి స్నేహితులు పరామర్శించి రూ.25వేలు, 50కేజీల బియ్యంను అందజేశారు. పరామర్శలో దండుగుల అశోక్, పాశికంటి రామకృష్ణ, జగన్, బోళ్ల శ్రీకాంత్, ఒరుగంటి వెంకటేష్, దుర్గం నరేష్, నాగరాజు, ప్రభాకర్, రామచందర్, నరేష్, శేఖర్, నీలకంఠం, ఉమర్, అశోక్, అజిత్, సుమన్, రాజు, రమేష్, మధూకర్, ప్రదీప్ పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం

టేకుమట్ల, మార్చి 14, ప్రభాతవార్త



టేకుమట్ల మండలంలోని అంకుషాపూరం గ్రామాంలో అంగన్‌వ్వాడి టీచర్ తోట భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమము ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజన హాజరై మట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, ఎదిగే పిల్లలు అందరూ కూడా సమతుల ఆహారము సమీకృత ఆహారము తీసుకోవాలని ఆమె పలు సూచనలు చేశారు. వీటికి ఎంతో ఖర్చు చేసి ఎక్కడికో వెళ్లి ఆహార పదార్థాలు తెచ్చుకోవాలని అవసరం లేదని స్థానికంగా దొరికే ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలతో చేసిన పదార్థాలు తీసుకోవడం వల్ల చక్కని ఆరోగ్యం చేకూరతుందని ఆమె వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబ్బక్కపల్లి అంగన్‌వ్వాడి టీచర్ స్వప్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య. అంగన్‌వ్వాడి ఆయా సరిత, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నత స్థానాల్లో ఎదగాలి

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో నిలవాలని జిల్లా ప్రజాపరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోదెం కాంతరావు అన్నారు. గురువారం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 63 మంది విద్యార్థినీ విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు 85 మంది వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. విద్యాభ్యాసాలు గురువుల ఆదర అభిమానాలు విద్య నైపుణ్యాలు తోటి విద్యార్థులతో సంభాషించగా చక్కటి పాటలు నృత్యాలతో పాఠశాల ఆటలు పాటలు విద్యా తిరిగిరాని మరువలేని జ్ఞాపకాలుగా తల్లిదండ్రులతో కంటే కంటే ఎక్కువ సమయాన్ని గురువుల మధ్య బాల్యజీవితాన్ని గడిపామని కన్నీటితో ఆనందబాష్పాలు విరజిల్లుతూ గురువుల ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు బి.రాజేష్, ఎస్.వాణి, కే.శౌర్య, అసంతీన, పి.సరేందర్, బి.సురేష్‌కుమార్, ఎన్.రవీందర్‌రెడ్డి, పీ.రాధిక, ఎల్ భాస్కర్, ఏ.రవి, ఎస్.మల్లయ్య, బి.నిర్మల, ఏ.సుజాత, కే.స్వామి, ఎన్.స్వరూప, ఎన్.విజయలక్ష్మి, కే.పద్మ, అన్ని తరగతుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, అటేండర్లు, వంటశాల వృందం పాల్గొన్నారు.

## కురుమలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**-యువ చైతన్య సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు కడారి జనార్ధన్**

రేగొండ, మార్చి 14, ప్రభాతవార్త



కురుమలకు ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలని కురుమ యువ చైతన్య సమితి భూపాలపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు కడారి జనార్ధన్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కురుమ కులస్తులు కీలకంగా పని చేశారన్నారు. అలాంటి కురుమలపై కుట్ర జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గొల్ల కురుమలకు కలిపి కార్పోరేషన్ ఏర్పాటు చేయడం సరికాదన్నారు. 40లక్షల జనాభ ఉన్న కురుమలకు ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కురుమ బిసిబి, యాదవ బిసిడిలో ఉన్న ఈరెండు కులాలను ఎలా ఒక కార్పోరేషన్ చేస్తారని అన్నారు. వెంటనే ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి ప్రత్యేక నిధిని కేటాయించాలని అన్నారు.

## ఫార్మెషన్ రోడ్డు పనులను ప్రారంభించిన సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

నెక్కొండ, మార్చి 14, ప్రభాతవార్త

నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామ ఫెడరేషన్ రోడ్డు పనులను ఎస్‌డిఎఫ్ స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో పనులను ప్రారంభించిన టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, కుసుమ చెన్నకేశవులు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, బక్కి నరేష్, వడ్డె సురేష్, తిరునాళ్, గోకానిల్, దాసరి సంపత్, అప్పం శ్రీను, కన్నె వెంకన్న, హాకీ మహేష్, కంటెం సురేందర్, పోకల మునీశ్వర్, తమ్మిశెట్టి సాంబయ్య, గిరిదొమ్మలి యాదగిరి, వడ్డే ముత్తిలింగం, వడ్డే కరుణాకర్, మల్లారెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

దుగ్గొండి, మార్చి 14, ప్రభతవార్త



మహిళలు హక్కుల సాధన కోసం చేయిచేయి కలిపి నిరంతరం శ్రమించాలని నర్సంపేట ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ సింధూజ రెడ్డి, ఎడిటర్ ఎమ్.లక్ష్మి అన్నారు.మండలంలోని తిమ్మంపేట గ్రామంలో పిఓడబ్ల్యూ స్త్రీ సంఘటన వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళాల హక్కులను కాలరాస్తూ దాడులను హంసను ప్రేరేపిస్తున్న మత తత్వ రాజకీయాలను సామాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ స్త్రీ జిల్లా అధ్యక్షురాలు ఈర్ల పద్మ, రాష్ట్ర కార్యదర్శి మోడెమ్ శ్రీలత, దేవేంద్ర, శారద, శోభ, అనిత, స్వప్న, విజయ, సుజాత, వసంత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

రేగొండ, మార్చి 14, ప్రభాతవార్త

కొత్తపల్లి గోరి మండలకేంద్రంలోని చైతన్య భారతి పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డిఈఓగా ప్రేమ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారిగా ఐశ్వర్య, ప్రధానోపాద్యాయురాలుగా అక్షయ, పిఈటీగా రాహుల్‌తో పాటు మానస్విని, నైసీ, సుధీక్ష శరత్ వర్షిత్ ఒక్కరోజు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..విద్యాఆర్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వామి, నవీన్, సౌమ్య, మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.



# 16న జాతీయ లోక్ అదాలత్

మహబూబాబాద్,మార్చి14,(ప్రభాతవార్త) జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 16న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కేసులలో కక్షిదారులు తమతమ కేసులను రాజీ కుదుర్చుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్అదాలత్ కార్యక్రమంలో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, భూతగాదా, మోటార్ వెహికల్ యాక్సిడెంట్, వివాహ కుటుంబ తగాదా కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, చిట్‌ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇనూరెన్స్, ఎక్సైజ్, ట్రాఫిక్, దొంగతనాలు ఇట్టి కేసులలో ఇరువక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాజీపడదల్చుకునే కక్షిదారులు తమతమ కేసుల వివరాలను తమతమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి రాజీ కుదుర్చుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడుపాలన్నారు. లోక్ అదాలత్‌ను వినియోగించుకునే విషయమై ఎటువంటి సలహాలు, సందేహాలున్నా న్యాయ సహాయం కొరకు న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించి ఉచిత సలహాలు, సూచనలు పొందాలన్నారు.



## పేదలకు ఇళ్ల స్థలాలు అందేవరకు పోరాడుతాం

కురవి,మార్చి14,(ప్రభాతవార్త)



పేదలకు ఇళ్ల స్థలాలు అందేవరకు సిపిఐ పార్టీ పోరాడుతూనే ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. గురువారం మండలకేంద్రం శివారు సిపిఐ కాలనీలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు అందేవరకు సిపిఐ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు నిర్వహిస్తామన్నారు. నాయకులందరు సమన్వయంతో ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న, దూదికట్ల సారయ్య, బొల్లం ఉప్పలయ్య, బూర్గుల కృష్ణ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి పారువేట

కురవి,మార్చి14,(ప్రభాతవార్త)



భద్రకాళి సమేత వీరభద్రస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఆలయంలో పూర్ణాహుతి, బండి తిరుగుట, పారువేట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేరడ నుండి కురవి ఆలయానికి చేరుకున్న నేరడ బండ్లకు ఆలయ ఈవో సత్యనారాయణ స్వాగతం పలికి బండ్లుతిరిగే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పారువేటకు బయలుదేరిన వీరభద్రస్వామికి గ్రామశివారులో గ్రామ పెద్దలు స్వామివారికి ఘనస్వాగతం పలికారు. అక్కడ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామ పెద్దలను శాలువాలతో సత్కరించారు. ఈ మేరకు గ్రామ ప్రజలు, భక్తులు పారువేటకు బయలుదేరిన స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్‌గౌడ్, జనార్ధన్‌రెడ్డి, సంజీవరెడ్డి, చిన్నం గణేష్, పలువురు ధర్మకర్తలు, ఆలయ వంశ పారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, రమేష్, విజయ్‌కుమార్, అభిలాష్, విజయ్, శ్రీనివాసులు, తేజశర్మ, శివుడు, పుణ్యమూర్తి, ఆలయ సిబ్బంది రవి, జగన్, జితేందర్, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



## మానవజాతి చరిత్రను మలుపుతిప్పిన మహోన్నత మానవుడు కారల్‌మార్క్స్

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి

నర్సంపేట, మార్చి 14, (ప్రభాతవార్త)



ప్రపంచ మానవజాతి చరిత్రను మలుపు తిప్పిన మహోన్నత నేత కారల్ మార్క్స్ వర్ధంతి నర్సంపేట పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి హాజరై మాట్లాడుతూ మానవజాతి ఉనికిలో వచ్చిన ఐదు లక్షల సంవత్సరాలయింది. మనుగడ కోసం ప్రకృతిలో పోరాడుతూ తనకు తాను అభివృద్ధి చేసుకున్నాడని మనిషి చరిత్రలో అనేక సంఘటనలు అనేక సంఘర్షణలు అనేక మంది మనుషులు తమ చోటును ఆక్రమించాయి. కొందరు మనుషులు వాటికి నాయకత్వం వహించారు. వాటితో నడిచారు. వాటిని నడిపించారు. అటువంటి మహోన్నత వ్యక్తులతో కారల్ మార్క్స్ అగ్రగణ్యుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నమిండ్లస్వామి, హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, కలకోటి శ్రీధర్, పట్టణ నాయకులు, గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, కలకోటి అనిల్, పస్తం ఎల్లయ్య, కోట నరేష్, రామగిరి రాములు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ఏర్పడిన గుంత గ్రామస్తుల ఇబ్బందులు

చెన్నారావుపేట, మార్చి 14, (ప్రభాతవార్త)

ప్రధాన రహదారిపై గొయ్యి ఏర్పడటంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్న సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నెలకొంది. గ్రామంలో ఇటీవలే రోడ్డు విస్తరణ పనులు చేపట్టారని స్థానికులు పేర్కొన్నారు. చెన్నారావుపేట నుండి కోనాపురం, ఉప్పరపల్లి, మొండ్రాయి, మచ్చాపురం మీదుగా ఉన్నటువంటి ప్రధాన రహదారి డబుల్‌రోడ్డుగా మంజూరి అయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఉప్పరపల్లి నుండి మచ్చాపురం వరకు ఇట్టి నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. కాగా ఈ మార్గంలో నిత్యం భారీ వాహనాలు వెళ్లడం వల్ల రహదారి అస్తవ్యస్తంగా మారిందంటున్నారు. గ్రామ ప్రధాన కూడలిలో రహదారిపై గొయ్యి ఏర్పడిందన్నారు. దీంతో ఈ గొయ్యి మూలంగా స్థానికులే కాకుండా వాహనదారులు సైతం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా ఉన్నా అధికారులు కానీ, సంబంధిత కాంట్రాక్టర్లు కాని పట్టించుకోవడం లేదంటున్నారు. గొయ్యి మరింత ప్రమాదకరంగా మారక ముందే నివారణ చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## దుర్గమ్మ గుడి పూజలో పాల్గొన్న సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

నెక్కొండ మార్చి 14, (ప్రభాతవార్త)

నెక్కొండ మండల సూరిపల్లి రాంపూర్‌తండాలో దుర్గమ్మ గుడిపూజ కార్యక్రమానికి పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, సూరిపల్లి ఎంపిటిసి మాదాటి శారద- శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ ఇల్లా అధ్యక్షులు బండి శివకుమార్, కుసుమ చెన్నకేశవులు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, మండుల కవిరాజ్, నగేష్, సుధాకర్ పాల్గొన్నారు. అనంతరం తండావాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులని సత్కరించుకున్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## ఎన్నికల సంఘం నిబంధనలు పాటించాలి

-తొర్రూరు ఆర్డివో నర్సింహరావు

మరిపెడ,మార్చి14,(ప్రభాతవార్త)



త్వరలో జరుగబోయే సాధారణ పార్లమెంట్ ఎన్నికల సిబ్బంది, పిఓ, ఏపిఓలు, పోలీస్ సిబ్బంది రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలు తప్పక పాటించాలని తొర్రూరు ఆర్డివో నర్సింహరావు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో తొర్రూరు డిఎస్పి సురేష్‌తో కలసి ఎన్నికల సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల రూట్‌లను తయారుచేయాలన్నారు. సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అట్టి గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. వికలాంగుల కొరకు ప్రత్యేకంగా ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను సజావుగా జరిపించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గంలోని ఆయా మండలాల తహశీల్దార్లు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## పదోవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించాలి

మహబూబాబాద్,మార్చి14,(ప్రభాతవార్త)



పదోవ తరగతి విద్యార్థిని విద్యార్థులు త్వరలో జరుగబోయే వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాదించాలని మండలంలోని మాధవపురం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ అన్నారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదోవ తరగతి విద్యార్థులు ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీవితం ఒక బండరాయి లాంటిదని దాన్ని దాన్ని అద్భుతంగా చెక్కుకునే అవకాశం మీ చేతుల్లోనే ఉందని అన్నారు. మంచి మార్కులు సాదించి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు పేరు తీసుకరావాలన్నారు. అనంతరం పదోవ తరగతి విద్యార్థులకు హాల్‌టికెట్స్ అందజేశారు. ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకన్న పదోవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. అదేవిధంగా ఇటీవల జరిగిన సైన్స్‌డే, స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వి.స్నేహలత, కె.సుజాత, బి.సౌభాగ్య, దుర్గయ్య, నాగరాణి, ప్రవీణ్‌కుమార్, రాజేందర్, మాజీ ఎస్ఎంఎస్ చైర్మన్ ఎన్.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

ఖానాపురం, మార్చి 14, (ప్రభాతవార్త)

మంగళవారి పేటలో గురువారం ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాల్గొన్నారు. ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పులిచేరు కార్తిక, మరియు ఎంఈఓగా భూక్య చైతన్య పాల్గొన్నారు. ఉపాధ్యాయురాలుగా నీరజ, అక్షిత, మేఘన, శ్రావణి, ఉపాధ్యాయులుగా సాత్విక్, సాయితేజ, రిత్విక్, వినయ్ కుమార్ మొదలగు పిల్లలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భూక్య విజయలక్ష్మి, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, వాగ్య రమేష్, సాంబయ్య, మరియు అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి, మా ఎండిఎం కుక్కర్ స్వప్న, సాంబలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

చిన్నగూడూరు,మార్చి14,(ప్రభాతవార్త)

త్వరలో జరుగబోయే పదోవతరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ అన్నారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్నందున పదొవ తరగతి విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోవద్దన్నారు. ఇష్టంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయబృందం రెహమాన్, సతీష్‌రెడ్డి, రేణుకాదేవి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, రఘుపతి, పుష్పలీల, సోను, సతీష్‌కుమార్, నాగుల్‌మీరా, శ్రీలత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామాగ్రి పంపిణీ

నెల్లికుదురు,మార్చి14,(ప్రభాతవార్త)

మండలంలోని పార్వతమ్మగూడెం ఎంపి.యుపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయురాలు నాగుమీరా గురువారం విద్యార్థులకు సామాగ్రి అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్ తెలిపారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు నాగుమీర తన పిల్లలు సానియా, సల్మాన్‌ల సహహ మేరకు పాఠశాలకు రూ.6500విలువ గల బీరువా, విద్యార్థిని విద్యార్థులకు స్టీల్ గ్లాసులు, విద్యార్థుల తల్లులకు 60చీరెలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాతగా ముందుకు వచ్చిన



ఉపాధ్యాయురాలు మహ్మద్ నాగుమీరాను తోటి ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

## గార్లలో శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదలకు కృషి చేయాలి

గార్ల, మార్చి14 (ప్రభాతవార్త):

సుదూరప్రాంతాలలు, పట్టణ ప్రాంతాలకు వెళ్ళుటకు ఎక్స్‌ప్రెస్ రైళ్ళు నిలుపుదల లేక గార్లమండల ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని గార్ల రైల్వేస్టేషన్‌లో శాతవాహన సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ నిలుపుదల చేయుటకు కృషిచేయాలని పార్లమెంటు సభ్యులు, బిజెపి పార్టి జాతీయ జనరల్ సెక్రటరీ బండి సంజయ్‌ను భారతీయ జనతాపార్టి మండల అధ్యక్షులు జశ్వంత్ ఠాకూర్ కోరారు. గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మండల ప్రజలు రాకపోకల ద్వారా రైల్వేకు అత్యధికంగా ఆదాయం సమకూరుతుందని సూచించారు. కాని గార్లరైల్వే స్టేషన్ నుండి పట్టణ ప్రాంతాలకు విద్యపరంగా విద్యార్థులు, యువత, కళాశాలలకు, వ్యాపార పరంగా వ్యాపారస్తులు, తదితర విషయాలపై నిత్యం ప్రయాణం సాగిస్తుంటారని, సమ యా నుకూలంగా ఎక్స్‌ప్రెస్ రైళ్ళు నిలుపుదల లేకపోవడంతో ఇబ్బందులు ఎదు ర్కొం టున్నారన్నారు. శాతవాహన సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఎగువ, దిగువ నడిచే రైలు నిల పుదల చేయడం మూలంగా రైల్వేకు మరింత ఆదాయం పెరుగుతుందని సూ చించారు. దీనితో పాటు ప్లాట్‌ఫాం పొడిగింపు, డిస్‌ప్లేబోర్డులు, ప్రయాణికుల విశ్రాంతి గది, మంచినీటి వసతి తదితర అభివృద్ది పనులతో స్టేషన్ ఆధునీకరణకు కృషి చేయాలని ఈసందర్భంగా ఎంపిని జశ్వంత్ ఠాకూర్ కోరారు.



## ఆర్యవైశ్యుల చిరకాల స్వప్నం నెరవేరింది

### కృతజ్ఞతలు చెబుతూ రాజాపేటలో పాలాభిషేకం

రాజాపేట (ప్రభాతవార్త):

ఆర్యవైశ్యుల చిరకాల స్వప్నం కార్పొరేషన్ ఏర్పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో సంతోషంగా ఉందని తెలుపుతూ గురువారం రాజాపేట మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. రాజాపేటలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు. మాసభ ఆర్యవైశ్య మహిళా విభాగం కోశాధికారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధికా ప్రతినిధి కల్వ సుజాత పట్టుదల, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య కృషి వల్ల కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధికార ప్రతినిధి కల్వ సుజాతల ఫోటోలకు రాజాపేట మండల ఆర్యవైశ్యులు పాలతో అభిషేకం నిర్వహించారు. కృతజ్ఞతలు చెప్పారు. కార్పొరేషన్ ఏర్పాటుతోపాటు ఆర్యవైశ్యుల సంక్షేమం, రాజకీయంగా ప్రత్యేక ప్రాధాన్యతలు అందిస్తూ పూర్తి ప్రోత్సాహం అందిస్తానని బీర్ల ఐలయ్య హామీ ఇవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కల్వ సుజాత నాయకత్వంలో ఆర్యవైశ్య సంఘం ముందుకు సాగనుందని అన్నారు. రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ది లింగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ బెజగం రాజేశ్వర్, బిజ్జాల వెంకట్ లింగం, ఇమ్మడి



శ్రీనివాసులు, మొలుగు సోమలింగం, నంగునూరు రాజేశ్వర్, గుండ్ల పెంటయ్య, అత్తవెల్లి శ్రీకాంత్, బుస్సా వెంకటేశం, పెద్ది సంతోష్ కుమార్, మార్త జగదీశ్వర్, ఇమ్మడి శ్రీనివాసులు, బెజగం నాగభూషణం, ఉప్పల శ్రీనివాసులు, గంగిశెట్టి రాజు, పుల్లూరు శ్రీనివాసులు, రాజాపేట మండల యువజన విభాగం అధ్యక్షులు ు రాజు, నాళ్ల శేఖర్, బెజగంరాయణ, నంగునూరు సోమ య్య, మొలుగు చంద్రం పాల ్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వం ్యంలో పాలాభిషేకం చేయడం పట్ల రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్, యువజన విభాగం నాయకులు బల్ల యాదేశ్, నమిల కేదారి, ఆడేపు శ్రీశైలం, రాజాపేట పట్టణ అధ్యక్షులు ఐరెని నవీన్‌కుమార్ తదితరులు సంతోషం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల క్షేమం కోరుతూ వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తున్నది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు.

# తొర్రూరు వార్త

## మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌రావు మృతి

పెద్దవంగర,మార్చి14,(ప్రభాతవార్త)



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే గత కొన్ని రోజుల నుండి కడ్నీ సంబందిత వ్యాధితో బాధపడుతూ బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని యశోధ ఆసుపత్రిలో మరణించారు. మృతదేహన్ని మండలంలోని వారి స్వగ్రామం వడ్డెకొత్తపల్లి గ్రామానికి తీసుకవచ్చారు. ఈ మేరకు నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డిలు సుధాకర్‌రావు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వారి మరణం నియోజకవర్గానికి తీరని లోటు అన్నారు. మాజీమంత్రి యతిరాజారావు వారసునిగా రాజకీయ నాయకునిగా, వైద్యునిగా ప్రజల్లో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు సుధాకర్‌రావు అని అన్నారు. కాగా సుధాకర్‌రావు భౌతిక కాయానికి మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎంపి వినోద్‌కుమార్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

ఆలేరు (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతోఆర్థిక తోడ్పాటు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఆలేరు మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పొరెడ్డి శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో స్థానిక మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో సంఘం సమావేశంలో హర్షం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని కోరినా పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ భేటీల్లో, ఇతర కులాలకు కార్పొరేషన్లు ఆమోదం తీసుకోవడం గొప్ప విషయం అన్నారు. సహకార మంత్రివర్గానికి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యెలుగాల ఆంజనేయులు, ఎలగల స్వామి, మన్నె సంతోష్, ఎలుగల వెంకటేష్, పత్తిరాములు, తోట బాలరాజు, పదాల రాంబాబు, పంతం కృష్ణ, సోమిశెట్టి చిన్న, ఎలుగల పాపయ్య, గాండ్ల రమేష్, జంగిడి యాదగిరి, మణికొండ సత్యనారాయణ, మణికొండ బాలరాజు, వెలుగల జగన్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు

గుండాల/భువనగిరి (ప్రభాతవార్త):

కేంద్ర సంస్థ అయిన ఎన్ ఎడిసిపి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా రేపటి జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి నెలరోజుల పాటు అన్ని గ్రామాలలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ సదానందం తెలిపారు. పశు వద్యశాఖ సిబ్బంది ప్రతి మండలంలో 3-4 బృందాలుగా ఏర్పడి జిల్లాలో ఉన్న లక్షన్నర ఆవు జాతి, గేదే జాతి పశువులన్నింటికి టీకాలు వేస్తారిన, జిల్లాలోని పాడి పశువుల యజమానులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రోగ్రాంలో ప్రతి పశువుకు ఒక గుర్తింపు నంబర్ ఇవ్వటమే కాకుండా యజమాని వివరాలు, టీకాల ఇచ్చిన వివరాలు అన్ని ఆన్‌లైన్లఓ నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# నేడు అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం

## ప్రతీ సమావేశానికి సగం మంది డుమ్మా
## నేటి సమావేశానికైనా హాజరయ్యేనా
## స్థానిక సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం

*మంగపేట మార్చి14, ప్రభాతవార్త*

నేడు మంగపేట మండలంలోని గంపోనిగూడెంలో ఉన్న రైతు వేధికలో అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్‌తో సమావేశం జరగనుంది. ఈసమావేశానికి అన్ని శాఖల అధికారులు వారి శాఖకు సంబందించిన పూర్తి సమాచారంతో సమావేశానికి రావాలని ఆదేశాలు జారీ చేశారు.నేడు ఉదయం 10గంటలకు గంపోనిగూడెంలోని రైతు వేధికలో జరిగే సమావేశానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరు కానున్నారు. ఈసమావేశంలో నైనా సమస్యలకు పరిష్కారం దొరికేనా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మంగపేట మండలంలో ప్రతీ సమావేశానికి జిల్లా స్థాయి ఏఅధికారి వచ్చినా సగం మంది సంబందిత శాఖల అధికారులు డూమ్మా కొట్టడం పరిపాటిగా మారింది. వచ్చిన అధికారులు సైతం అధికారులు అడిగిన దానికి సరిగ్గా సమాచారం ఇవ్వరు గతంలో అనేక సమావేశాల్లో ఈతతంగం జరిగింది.



అయినా హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోరు అన్న ధీమాతోనే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రతీ సంవత్సరం వేసవి కాలం ప్రారంభంలోనే త్రాగునీటి సమస్య అధికంగా ఉంటుంది, అనధికార విధ్యుత్ కోతలతో పంట పొలాలు ఎండిపోతున్నా యి. సీజనల్ వ్యాధుల వ్యాప్తిలో ములుగు జిల్లాలో మంగపేట మండలం ముందుంటుంది. మంగపేట మండలంలోని మారుమూల గ్రామాలల్లో ప్రస్తుతం త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని మండల ప్రజలు తెలుపుతున్నారు దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టిసారించేనా మండలంలో ప్రత్యేకాధికారుల పాలనలో ఏవిధంగా పనులు జరుతున్నాయో చూస్తే అర్ధమవుతుంది. మంగపేట మండలానికి సర్పంచ్ ఎన్నికలు లేక పోవడంతో అధికారులపైనే ఆధారపడాల్సి వస్తుంది. మండల సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.




# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

*గూడూరు, మార్చి 14, ప్రభాతవార్త*



మండలంలో మృతి చెందిన వారి కుటుంబాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ గురువారం పరామర్శించారు. మండలంలోని నాయకల్లి గ్రామంలో రూపిరెడ్డి లక్ష్మి, తాళ్లపాటితండాకు చెందిన బానోతు దా ్వలీలు మృతి చెందగా ఎమ్మెల్యే మురళీనాయక్ గురువారం ఆ రెండు గ్రామాలను సందర్శించి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. తాళ్లపాటితండాలో ద్వాలీ మృతదేహం వద్ద నివాళులర్పించారు. అంతకుముందు గుండెంగలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు పలువురు పాల్గొన్నారు.నాయకులు పలువురు పాల్గొన్నారు.

# దళారులను నమ్మవద్దు తహాశీల్ధార్

## ఏదైనా సమస్య ఉంటే నేరుగా రావాలి

*మంగపేట మార్చి14, ప్రభాతవార్త*

మంగపేట మండలంలో ధరణి ధరఖాస్తుల ప్రక్షాళనలో బాగంగా ఆవిష్క్రతంగా ఉన్న ధరణి, భూసంబందిత సమస్యలు పరిష్కరించడానికి ధరఖాస్తులను భూసంబందిత సమస్యలు ఉన్న వారు ధరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందని మంగపేట తహాశీల్ధార్ భైరి వీరాస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధఖాస్తులను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించ బడుతుందని ఆయన అన్నారు. ధరఖాస్తులను మీసేవా సర్వీస్ సెంటర్ నుండి నమోదు చేసుకోవడంలో నమోదు చేయుటకు నిర్ధేశించిన రుసుము కన్నా ఎవరైనా మీసేవా నిర్వాహకులు ఎక్కువగా డబ్బులు అడిగినా, ఆవిధంగా కాకుంటే ధళారులు ఎవరైనా ర్లోభపెట్టి డబ్బులు అడిగితే మంగపేట తహాశీల్ధార్ కార్యాలయంలో పిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు ఆయన వెంట డిప్యూటీ తహాశీల్ధార్ మల్లేశ్వర్‌రావు ఉన్నారు.

# విధ్యార్ధులు అప్రమత్తంగా ఉండాలి. ఎస్ఐ రవికుమార్

## గోదావరికి, చెరువుల్లో ఈతకు వెళ్ళవద్దు

*మంగపేట మార్చి14, ప్రభాతవార్త*



నేటి నుండి తెలంగాణా వ్యాప్తంగా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఒక్క పూట బడులు ప్రారం భమవుత ున్నా యని కావున విధ్యార్ధు గోదావరి, చెరువులు, గుంటలు, బావుల వైపు ఈతకు వెళ్ళ వద్ద వెళ్ళి ప్రమాదాలకు గురికావోద్దని ఎస్ఐ రవిమార్ గుర ువారం ఒక ప్రకటనలో కోరారు.

# భారతీయ జనతాపార్టీలో చేరికలు

*పాలకుర్తి, మార్చి14 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రం గోపాలపురం గ్రామంలో భారతీయ జనతాపార్టీలో మండల బీఆర్ఎస్ నాయకులు, వల్మిడి దేవస్థానం మాజీ డైరెక్టర్ గోపాలపురం గ్రామ మాజీ వార్డుసభ్యుడు చేరగా వారికి ఈసందర్భంగా జనగామ జిల్లాపార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాలకుర్తి మండల అధ్యక్షులు దుంపల సంపత్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరిన పలువురు బీఆర్ఎస్ నాయకులు పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన కమ్మగాని నాగేష్, సలేంద్ర రామన్న, కన్నా సోమసత్తి, చిలుకమారి వెంకన్న, వల్మిడి ఆలయ మాజీ డైరెక్టర్ పిట్టల సైదులు, గోపాలపురం మాజీ వార్డుసభ్యుడు గుగ్గిళ్ల ముకద్దం ఉన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, శివరాజ్ యదవ్, పాలకుర్తి మండల యువమోర్చ నాయకులు గణగాని రాజు పాల్గొన్నారు.

# దడువాయి నూతన కమిటీ ఎన్నిక

*కేసముద్రం, మార్చి 14, ప్రభాతవార్త*



కేసముద్రం వ్యవసాయ మార్కెట్ దడువాయిల నూతన కార్యవర్గ ఎన్నిక గురువారం జరిగింది. నూతన కమిటీలో అధ్యక్షుడిగా ఆంగోతు మంగిలాల్, ఉపాధ్యక్షుడిగా కొడారి నాగేంద్రబాబు, ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి కృష్ణ, సహాయ కార్యదర్శిగా బట్టు సుధాకర్, కోషాధికారిగా బేతి రాజు, సహాయ కోషాధికారిగా సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా అరుణ్‌కుమార్, హరీష్, మధుకర్, రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పసుపు సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన

*కేసముద్రం, మార్చి 14, ప్రభాతవార్త*



పసుపు సాగులో ఆధునిక పద్దతులపై మండల రైతులకు అవగాహన కలిగించారు. ఈమేరకు విలేజి కేసముద్రం రైతు వేదికలో గురువారం నిజామాబాద్ జిల్లా కమ్మరిపల్లి పసుపు పరిశోధన కేంద్రం, మల్యాల హెచ్ఆర్ఎస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సభలో రైతులకు పలు సూచనలు చేసారు. ఆధునిక పద్దతిలో పసుపు సాగు చేసే విధానాలను వివరించారు. కొత్త యాజమాన్య పద్దతుల గురించి తెలిపారు. ఉద్యానవన శాఖ నుండి వచ్చే సబ్సిడీల గురించి, పామాయిల్ తోటలలో అంతర్ పంటల గురించి, డ్రిప్ ఇరిగేషన్ గురించి వివరించారు. ఈ సదస్సులో పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు మహేందర్, శ్రీనివాస్, భాస్కర్, ఫార్మర్ ప్రొడూ ్యసర్ చైర్మన్ జైపాల్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, నరసింహారెడ్డి, సుధాకర్, రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆక రాధాక్రిష్ణ

*మంగపేట మార్చి14, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని భోరునర్సాపురం గ్రామంలో రామాలయం వీధిలో రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి సీతక్క చొరతో గ్రామాభివృద్ది కోసం 15లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ములుగు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆక రాధాక్రిష్ణ గురువారం కొబ్బరికాయ కొట్టి నూతన రోడ్డు పనులను ప్రారంభించారు.

ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు మైలా జయరాంరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలక్రిష్ణ, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సాంబశివరావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లన్న, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదయతుల్లా, అధ్యక్షులు పందిరి మోహన్, మండల సీనియర్ నాయకులు బండపెల్లి నర్సయ్య, నర్సయ్య, మైలా మల్లి ఖార్జున్, నూతలకంటి నరేష్ తదితరులు పాల్గోన్నారు.

బుచ్చంపేటలో రోడ్డు పనులు ప్రారంభం

మంగపేట మండలంలోని బుచ్చంపేట గ్రామంలో రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి సీతక్క చొరతో గ్రామాభివృద్ది కోసం 10లక్షలతో సీసీ రోడ్డు పనులను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి ఎంపెల్లి సమ్మయ్య, గ్రామ అధ్యక్షులు కటుకూరి నాగయ్య, జగ్గం భానుచందర్, మండల యూత్ గౌరవ అధ్యక్షులు రాచకొండ సోమయ్య, మండల సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, పల్లె శోభన్‌బాబు, గడ్డం శ్రీహరి, ధార ధర్మయ్య, పగిడిపెల్లి రవి, సామా వెంకట రామయ్య, అక్కెనపెల్లి మధు, ముత్యం నారాయణ, కొంపెల్లి కొమురయ్య, పీటల సత్యం, బంటు రాములు, కొత్తపెల్లి సారయ్య, ఎడ్ల వెంకన్న, మల్లెం మాణిక్యం, మండల యూత్ నాయకులు ఎడ్ల నరేష్, చింతగుంట ప్రవీణ్, మల్యాల నరేష్, ముష్వల చంటి, గ్రామ యూత్ అధ్యక్షులు నగిలి, పరశురాములు, భూర్గుల శివాజి తదితరులు పాల్గోన్నారు.



# ఎస్ఐని సన్మానించిన పీస్ కమిటి

*కేసముద్రం, మార్చి 14, ప్రభాతవార్త*

మండలానికి చెందిన పీస్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఐ వంశీధర్‌ను శాలువాతో సన్మానించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం నిర్వహించిన పీస్ కమిటీ సమావేశం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఎస్ఐ వంశీధర్ మాట్లాడుతూ మండలంలో అన్ని మతాల వారు సామరస్యంగా ఉండాలని కోరారు. సమాజ హితం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ జిల్లా అధ్యక్షుడు పిల్లి కుమారస్వామి, ఎండిపిఎల్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు ఎలుక ప్రభుజీవన్, అప్పాల పేతురు, ముస్లిం మత పెద్ద మహ్మద్ అలీ, ఓలం శ్రీను, పొదిల్ల నరసింహారెడ్డి పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలి

**మొదటి పేజీ తరువాయి :**

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బుధవారం రాత్రి మండల ప్రజాపరిషత్ కార్యాయలంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, ఇందుకు అవసరమైన, చేపట్టాల్సిన చర్యలపై విద్యుత్‌శాఖ, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్‌కార్డు కలిగిన ప్రతి పేద కుటుంబానికి 200యూనిట్లలోపు ఉచిత విద్యుత్‌ను అందజేసి గృహజ్యోతి పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఈపథకంలో అర్హత ఉండి లబ్ధిపొందని వారెవరైనా ఉంటే అధికారులు వారిని గుర్తించి అర్హులైన అందరికీ గృహజ్యోతి అందేలా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి మంచినీటి సమస్య ఏర్పడకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాకాలం ప్రారంభమయ్యే వరకు ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూసేందుకు జిల్లాలో ఉన్న మంచినీటి వనరులు, అవసరమైన తాగునీటి పరిమాణం, సమస్యలు అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ..ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు గ్యారంటీలపై దరఖాస్తులు



స్వీకరించాలని, ఇంకా ఎవరైనా అర్హులుంటే జిల్లాలోని అన్ని ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజాపాలన సహాయక కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిపొందని అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సేకరించిన దరఖాస్తులలో తప్పులు లేకుండా సరిచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వేసవిలో మంచినీట సమస్య రాకుండా తగు చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా మంచినీటి సమస్య వస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎంపిపి చింతలపల్లి మలహల్‌రావు,, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నేర చేదనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

**మహబూబాబాద్,మార్చి14,ప్రభాతవార్త**

నేర చేదనలో పోలీస్ అధికారులు సాంకేతిక జరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. గురువారం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ నేరనిరూపనకు సాక్ష్యాదారాలను పకడ్బందీగా సేకరించి నేరస్థులకు శిక్షపడే విధంగా చేసి కన్విక్షన్ రేటు పెంచాలన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రియ ఆధారాలతో దర్యాప్తు చేయడం ద్వారా చట్టపరిధిలో నిందితులకు కఠినమైన శిక్షలుపడేలా చూడాలన్నారు. ఎన్నికల సమయంలో నమోదైన కేసులు పూర్తి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల సందర్భంగా పోలీసులు ఎన్నికల సంఘం నియంత్రణలో పనిచేయాలని సూచించారు. పిడిఎస్ రైస్, ఐడి లిక్కర్, గంజాయి, ఇతర ఆర్గనైజింగ్ క్రైమ్‌లు చేసేవారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పోలిస్ స్టేషన్ పరిధిలో ఎప్పటికప్పుడు



ఎస్‌హెచ్‌వోలు ఏం జరుగుతుందనే సమాచారం వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం విజబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలన్నారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్థులను తనికీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, ట్రైని ఐపిఎస్ పందరి చేతన్, తొర్రూరు డిఎస్పి సురేష్, సిఐలు, ఆర్‌ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండ అన్ని చర్యలు చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి :**

మంత్రి మాట్లాడుతూ గ్రామాలలో ఎండాకాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. త్రాగునీటికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి హుస్నాబాస్ నియోజకవర్గానికి 3.5 కోట్ల రూపాయలకు కేటాయించారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన బాధ్యత అని అన్నారు. తనను ఆశీర్వదించిన నియోజక వర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. రేషన్ కార్డుల జారీ త్వరలో జరగనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు యువతను క్రీడల్లో ప్రోత్సహించే విధంగా ప్రణాళిక ముందుకెళ్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ ఎల్కతుర్తి మండలంలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. హనుమకొండ జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల స్వప్న, వైస్ ఎంపిపి తంగెళ్ల నేష్, హనుమకొండ, హుస్నాబాద్ ఆర్డీవోలు వెంకటేష్, రామ్మూర్తి, జడ్పిసీఈవో విద్యాలత, ఎంపిడివో విజయ్‌కుమార్, ఆర్‌అండ్‌బి పంచాయతీరాజ్ శాఖల అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## డిసిసిబి సేవలను
# సద్వినియోగం చేసుకోవాలి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు
### 'ఐనవోలు'లో డిసిసి బ్యాంకు ప్రారంభం

**ఐనవోలు,మార్చి14,ప్రభాతవార్త**

డిసిసి బ్యాంకు సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు అన్నారు.గురువారం మండల కేంద్రంలో వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో నిర్మించిన నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు హాజరై ప్రారంభించారు.అనంతరం డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అధ్య క్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.గ్రామీణ ప్రాంత రైతులు తమ పిల్లల పై చదువుల కోసం విదేశాలకు పంపుటకు ఇతర బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందు పడతారని కానీ డిసిసి బ్యాంకు విద్యార్థులకు లోన్ల ఇచ్చి మళ్లీ వసూలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు.సహకార బ్యాంకు సేవలను రైతులు,వ్యాపారులు,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు మాట్లాడారు.సహకార బ్యాంకులో క్రాస్‌లోన్లు,దీర్ఘకాలిక



రుణాలు,వ్యాపార,గోల్డ్‌లోన్స్,మార్ట్‌గేజ్,మహిళ సంఘాలకు సైతం రుణాలు ఇవ్వనున్నట్లు వివరించారు.ఇతర బ్యాంకుల కంటే అత్యధిక వడ్డీతో డిపాజిట్లు సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు బ్యాంకు వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్లు దొంగల రమేష్,అన్నమనేని జగన్మోహన్‌రావు, మాడుగుల రమేష్,పోలేపక శ్రీనివాస్,ఎలుగం రవిరాజా,కొండా నరేందర్, చెట్టుపల్లి మురళీధర్,ఎర్రబెల్లి గోపాల్‌రావు,సంపెల్లి నర్సింగరావు, హరిప్రసాద్, బ్యాంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వజీర్‌సుల్తాన్,ఏజీఎం రాజశేఖర్,డిసివో నాగేశ్వర్‌రావు,కో ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ,ఎంపీటీసీ కొత్తూరి కల్పన,వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు,పాలకవర్గ సభ్యులు,బ్యాంకు మేనేజర్ శ్రవణ్,అధికారులు,ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి విద్యార్థులకు బ్యాంకింగ్ అండ్
# ఫైనాన్స్‌లో ఉచిత శిక్షణ

**మహబూబాబాద్,మార్చి14,ప్రభాతవార్త**

హైద్రాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా హైద్రాబాద్‌లో బిసి విద్యార్థిని విద్యార్థులకు రెండు నెలల పాటు నాన్ రెసిడెన్షియల్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బి.సి స్టడి సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.పి.వి ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. శిక్షణ పూర్తి అయిన తర్వాత ప్రైవేట్ బ్యాంకుల్లో ప్లేస్‌మెంట్ ఇవ్వనున్నట్లు వివరించారు. 26సం వత్సరాలు వయసు లోపు ఉన్నవారు డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు. టిఎస్‌బిసిస్టడిసర్కిల్.ఈజిజి.గౌ.ఇన్‌లో ఈ నెల 25లోగా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ధరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 31న వరంగల్‌లో ఆన్‌లైన్ స్క్రినింగ్ పరీక్ష నిర్వహించినున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 0870-2571192, 040-29303130ను సంప్రదించాలన్నారు.

# పరిశ్రమలకు అనుమతులు సకాలంలో మంజూరు చేయాలి

**మహబూబాబాద్,మార్చి14,ప్రభాతవార్త**



జిల్లాలో పరిశ్రమల పరిపాలన అనుమతులు సకాలంలో మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో టిఎస్ ఐపాస్ ద్వారా ఐదు ధరఖాస్తులు రాగా వాటిని పరిశీలించి సంబందిత శాకల వారిగా అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. టిప్రైడ్ పథకం ద్వారా ధరఖాస్తు చేసుకున్న 21మంది ఎస్టి, 4ఎస్సిలకు రూ.70,33,498 రూపాయల సబ్సిడిని మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబందనల ప్రకారం ధరఖాస్తు చేసుకున్న వాటిని టిఎస్ ఐపాస్, టిప్రైడ్ పథకం లబ్ధిదారులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సకాలంలో అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం ఇండస్ట్రీస్ సత్యనారాయణ, ఎన్‌పిడిసిఎల్ ఎస్సి నరేష్, ఎస్సి కార్పోరేషన్ ఈడి బాలరాజు, ఆర్డివో మనోహర్, ఫ్యాక్టరీ ట్రైబల్ వెల్ఫేర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**మహబూబాబాద్,మార్చి14,ప్రభాతవార్త**



జిల్లాలో పదొవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 18నుండి ఏప్రిల్ 2వరకు జరిగే పదీ పరీక్షలకు 49సెంటర్‌లలో 8191మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మాస్‌కాపియింగ్‌కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉన్న జీరాక్స్ సెంటర్‌లను మూసివేయాలని, 144సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఒక ఏఎన్ఎం, ఇద్దరు ఆశా వర్కర్లను నియమించాలన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలని అన్నారు. విద్యార్థుల సందేహాల నివృత్తికి సెల్:9849761012, 9490556656 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి రామారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జీడబ్ల్యూఎంసి కమీషనర్‌గా బాధ్యతలు
# చేపట్టిన అశ్విని తానాజీ

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌గా అశ్విని తానాజీ వాకడే బాధ్యతలు స్వీకరించిన అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను గురువారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా



జిల్లా కలెక్టర్‌కు అందించగా జీడబ్ల్యూఎంసి కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అశ్విని తానాజీ వాకడేకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీనియర్ నేషనల్ ఖోఖో పోటీలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థి



**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 14 (ప్రభాతవార్త) :** హన్మకొండ సుబేదారి కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బీఎస్సీ రెండవ సంవత్సరం చదువుతున్న నేతకాని రాకేష్ ఈనెల 28నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు కొత్త ఢిల్లీలో జరుగు సీనియర్ నేషనల్ ఖోఖో పోటీలకు హాజరవుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ మేరకు విద్యార్థిని అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్య, క్రీడలపట్ల ఎక్కువ ఆసక్తి చూపాలని, జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొనడం గొప్ప విషయమని ఆమె అన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డా.పుల్ల రమేష్, కళాశాల పీడీ డాక్టర్ భాస్కర్ పాల్గొన్నారు.

## మేయర్‌ను కలిసిన కమిషనర్



**వరంగల్ కార్పొరేషన్, మార్చి 14 (ప్రభాతవార్త) :** బల్దియా నూతన కమిషనర్‌గా గురువారం పదవీబాధ్యతలు చేపట్టిన అశ్విని తానాజీ వాకడే గురువారం సాయంత్రం నగర మేయర్ గుండు సుధారాణిని ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందచేశారు. ఈసందర్భంగా మేయర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా ఇరువురు నగరంలోని వివిధ అభివృద్ధి పథకాల కింద చేపట్టబడి కొనసగుతన్న పనుల పురోగతిపై చర్చించారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కడియం కావ్య





**వరంగల్ కలెక్టరేట్, మార్చి 14 (ప్రభాతవార్త) :** బీఆర్ఎస్‌పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యను పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా వరంగల్ బీఆర్ఎస్‌పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భద్రకాళి దేవాలయ ప్రధాన అర్చకులు శేషు అయ్యగారు పూజాది కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక ఉత్తర్వులు అందచేస్తున్న కేయూ వీసీ



**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 14 (ప్రభాతవార్త) :** కేయూ ఉద్యోగి గాదె ఎల్లస్వామి కామాటి గత సంవత్సరం జనవరిన మృతిచెందడంతో ఆయన కుమారుడైన గాదె దివాకర్‌కు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి మాలి గా నియమిస్తూ కారుణ్య నియామక ఉత్తర్వులను గురువారం జారీ చేశారు. ఈసందర్భంగా వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ గాదె దివాకర్‌కు ఆ ఉత్తర్వులు అందచేశారు.

## దళిత బహుజన ఉద్యమ ద్రోహి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**వరంగల్ కలెక్టరేట్, మార్చి 14 (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్రంలో దళిత బహుజన ఉద్యమ ద్రోహి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అని ఉమ్మడి వరంగల్ జిలాన ఇన్‌చార్జి మేకల సుమన్ అన్నారు. వరంగల్ జిల్లా ధర్మ సమాజపార్టీ ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ధర్మ సమాజ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహారాజ్ మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఖండించారు. గురువారం వరంగల్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మేకల సుమన్ మాట్లాడుతూ బహుజన ద్రోహి, బహుజనుల ఆత్మగౌరవాన్ని కేసీఆర్ పాదాల దగ్గర తాకట్టు పెట్టిన వ్యక్తి ఆర్ఎస్ ప్రవీణ్ అన్నారు. బహుజన ముసుగులో తన కుటుంబం రాజకీయంగా ఎదగడానికి తమ్ముడికి, చెల్లెకు, బావకు ఎమ్మెల్యే టికెట్లు ఇప్పించుకొని ఆర్థికంగా బలపడి వేలకోట్లరూపాయలు సంపాదించుకుని టీఆర్ఎస్ తీర్థం తీసుకున్నారని అన్నారు. త్యాగం అనే పేరు చెబుతూ బహుజనులను మోసం చేస్తున్నారని అన్నారు. ఏ రోజు కూడా కాన్షిరాం సిద్ధాంతం గురించి మాట్లడకుండా సావు మహారాజ్ పెరియర్ రామస్వామి, మహనీయుల ఆలోచన స్ఫూర్తిని బోధించకుండా వ్యక్తిగత స్వార్థం కోసం బహుజన సమాజ్‌పార్టీని వాడుకుంటు బహుజనులను మోసం చేసిన దొంగ అని, నీలాంటి వ్యక్తిని తెలంగాణ రాష్ట్ర రాజకీయాల నుంచి బహిష్కరిస్తున్నామని అన్నారు. అలాగే మా నాయకుడు విశారదం మహారాజు ని అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ 48గంటలలోపు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తెలంగాణలో ఉన్న బహుజనులు అంతా మేలుకొని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను బహుజనుల ముసుగులో వచ్చే దొంగను బహిష్కరించాలని వరంగల్‌జిల్లా కమిటీ తరుపునుంచి హెచ్చరిస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు డా.క్రీడల ప్రసాద్‌పటేల్, జిల్లా నాయకులు రవి, సునీల్, శ్రావణ్, పూర్ణచందర్, శ్రీనివాస్, మల్లికార్జున్, శివకృష్ణ, బాబు పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**భీమదేవరపల్లి ప్రభాతవార్త:** మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం బీజేపీ కార్యకర్తలు చేశారు. గురువారం మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు పృథ్వీ రాజ్ గౌడ్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ హాజరై మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం మాట్లాడుతూ.. మండలంలోని 16 గ్రామాల అభివృద్ధికి కోటి 75 లక్షల నిధులతో ఓపెన్ జిమ్స్ కమ్యూనిటీ హాల్స స్థానిక ఎంపీ బండి సంజయ్ సొంత నిధులతో అభివృద్ధికి ప్రోసిడింగ్ పత్రాలు ఇచ్చారని, రాబోవు రోజుల్లో బండి సంజయ్ ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు దొంగల కొమురయ్య, ఊస కోయిల కిషన్, శ్రీనివాస్, దొంగల వేణు, ఐలయ్య, సదానందం, దాట్ల మధుకర్, పెద్ది శివ కరుణాకర్, రాజగోపాల్, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలను పర్యవేక్షించిన కేయూ ఇంజనీర్లు డీవో





**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 14 (ప్రభాతవార్త) :** హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను గురువారం కేయూ అభివృద్ధి అధికారి (డీవో) ప్రొఫెసర్ వాసుదేవరెడ్డి, ఇంజనీర్ల బృందం కళాశాలను అణువణువు పరిశీలించారు. కళాశాలలో రెండుసంవత్సరాల క్రితం అగ్నికి ఆహుతి అయిన సెమినార్ హాల్, అదేవిధంగా కళాశాల భవనాన్ని పరిశీలించారు. బిల్డింగ్ స్లాబ్ పెచ్చులు ఊడిపోవడం, వాటర్ లీకేజీ సమస్య, భవనాల చుట్టు ఉన్న చెట్లవల్ల స్లాబ్‌పై ఆకువలం చేరి వర్షపునీరు బయటకు పోకపోవడం వల్ల లీకేజీలు అవుతున్నట్లు ప్రాథమికంగా ఇంజనీర్ల బృందం నిర్ధారించారు. ఈ సందర్భంగా కేయూ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ వందసంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉన్న ఇంత పెద్ద కళాశాలభవనం వర్షపునీటి లీకేజీ వల్ల గోడలు, స్లాబ్‌పై పెచ్చులు ఊడిపోతున్నాయని వెంటనే మరమ్మతు చేయించుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు ఆయన తెలిపారు. స్లాబ్‌పై పడే నీటిని ఎప్పటికప్పుడు బయటకు పోయేవిధంగా ఔట్‌పుట్ పైపులైన్ వేయాలన్నారు. స్లాబ్‌లపై పేరుకపోయిన చెత్తాచెదారం వెంటనే తొలగించాలని, స్లాబ్‌కు ఆనుకొని ఉన్న చెట్లను కటేయాలన్నారు. డీవో వెంట కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ డా.రమేష్, కళాశాల శిథిల భవనం చూపించి మరమ్మతులు చేసేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో కేయూ ఇంజనీర్‌రమణయ్య, భవనీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల కలను నిజం చేయాలి

–వరంగల్ ఏసీపీ నందీరాం నాయక్

**వరంగల్ కలెక్టరేట్, మార్చి 14 (ప్రభాతవార్త) :** జన్మనిచ్చిన తల్లిదండ్రుల కలను నిజం చేయాలని వరంగల్ ఏసీపీ నందీరాంనాయక్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం వరంగల్ మట్టెవాడ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న వందమంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పరీక్షా ప్యాడ్లు, నోట్‌బుక్స్, పెన్సిళ్లు, పెన్నులు, స్కేల్స్‌ను ఏసీపీ నందీరాంనాయక్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఎన్నో ఆశలతో పిల్లల తల్లిదండ్రులు వారి భవిష్యత్ ప్రయోజకులను చేయాలని, భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని కష్టపడి వారికి చదివిస్తున్నారని అన్నారు. వారి కష్టాన్ని వృధా చేస్తూ కొంతమంది విద్యార్థులు మద్యానికి, డ్రగ్స్‌కు అలవాటుపడి తల్లిదండ్రుల కష్టాన్ని నీరుగారుస్తున్నారని అన్నారు. తల్లిదండ్రుల పడే కష్టాన్ని విద్యార్థులు గమనించి చెడు అలవాట్లకు బానిస కాకుండా సన్మార్గంలో నడిచి మంచి మార్కులు సాధించి ఉన్నతస్థాయిలో విజయం సాధించి తల్లిదండ్రులకు బహుమతిగా అందించాలని తెలిపారు. కార్యక్రమంలో మట్టెవాడ సీఐ తుమ్మగోపి, ఎస్ఐలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అరే కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**-రాష్ట్ర నాయకులు చిట్టంపల్లి శివాజీ**

**-సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఆరె కుల సంక్షేమ సంఘం నాయకులు చింటం పల్లి శివాజీ, జెండా రాజేశ్వరరావు, దిగంబ రావు, ముర్తాల చందర్రావు, వల్లెరావు, మనోహర్‌రావు, అంజన్‌రావు తదితరులు మండల కేంద్రానికి వచ్చిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా మాట్లాడారు. ఆరోల్ల బిసిడి(34) కులస్తులకు రాష్ట్రంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందించి ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ఆరోల్లగా పిలువబడే సుమారు 12వ శతాబ్దములో మహారాష్ట్ర నుండి ప్రాంతానికి వలస రాగా చరిత్రలను కలిగి ఉన్న ఆరే సంఘం



నాయకులను చత్రపతి శివాజీ వారసులం అనే పిలవ వాడే మేము వ్యవసాయ కూలీలుగా జీవిస్తూ నేడు తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన కులాల జాబితాలో బిసి డీ 34లో కొనసాగుతూ విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక రంగాలలో వెనుకబడి పోయినామని, జీవనశైలిలో మార్పు కోసం రాష్ట్ర ప్రభుత్వం మాకు తెలంగాణ రాష్ట్రంఒల ఆరె కులం నుండి నేటికి కేంద్ర పాలిత ప్రాంత శాఖలో ఉద్యోగాలకు ఎన్నిక కాలేకపోతున్నామని, రాష్ట్ర క్యాడర్‌లో ఉన్నత పదవులకు ఎన్నిక కాలేక ఇబ్బందుల పాల అవుతున్నామని తెలియజేస్తూ ఆరె కులస్తులము అయిన మేము సామాజిక విద్య రాజకీయ ఆర్థిక వ్యాపారంలో రంగాలలో అభివృద్ధి చెందలేక సమాజంలో ఇతర వరాలతో సమానమైన జీవన విధానం కొనసాగిస్తూ ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించి తెలంగాణ రాష్ట్రంలో ఆరెకుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తమ బాధ్యతగా తీసుకొని ఆరె కులస్తులకు న్యాయం జరిగేలా చూడాలని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆరె కులస్తులు వెనుకబడి ఉండడం వాస్తవేమని, బీసీ జాబితాలో ఉన్నప్పటికీ ఉప కులాలు ఉండడం వల్ల ఆరె కులస్తులకు న్యాయం చేయలేకపోతున్నామని అన్నారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆరెకుల సంఘం నాయకులు చిట్టంపల్లి శివాజీ, రాజేశ్వరరావు, అంజన్‌రావు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల ఆరె సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**-మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్**

పరకాల, మార్చి 14, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సామాన్య ప్రజలు ఆనందంలో ఉన్నారని మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్ అన్నారు. పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డిని గురువారం రజాక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక నుంఛ పరకాల నియోజకవర్గం అంతా అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు తెలంగాణ ఏర్పాటు చేయడం కోసం ఆత్మబలిదానాలు చేసుకుంటున్న క్రమంలో తల్లి సోనియాగాంధీ వెంటనే తెలంగాణను ప్రకటించిన ఆ రుణం తీర్చుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి కూర్చుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసి చూపిస్తుందన్నారు. ఈ విషయంలో ఎవరికి ఎటువంటి సందేహాలు ఉండాల్సిన అవసరం లేదన్నారు. ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణం ప్రారంభించడంతో పెద్ద ఎద్దున రాష్ట్రంలోని మహిళలు సౌకర్యాన్ని ఉపయోగించుకొని పెద్ద ఎత్తున ఆనందపడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి స్పష్టంగా కనబడుతుందని వెల్లడించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ మాఫీ చేయడం, రూ.500లకే సిలిండర్ అదించడం మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద ఎత్తున మేలు చేసే విధంగా ఉంటుందని ఆయన వివరించారు. ఏదేమైనా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు ఇచ్చిన ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు.

## వీధి కుక్కల కట్టడి ఎలా...?

పరకాల- ప్రభాతవార్త:



పట్టణ గ్రామాలలో ఎక్కడ చూసినా వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. ఇటీవల కాలంలో వాటి సంతతి బాగా పెరిగిపోయింది. కట్టడి చర్యలు లేకపోవడంతో ఏటా వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరుగుతుంది. పట్టణంలోని వీధుల్లో.. ప్రధాన రోడ్లపై కుక్కల స్వైర విహారం అధికమైంది. మున్సిపాలిటీలో విధి కుక్కల సమస్య ప్రజలను తీవ్రంగా వేధిస్తోంది. ఉదయం వాకింగ్‌కు వెళుతున్న వారిని కుక్కలు వెంటాడుతున్నాయి. వీధి కుక్కలను తరిమేందుకు వాకింగ్‌కు వెళుతున్న కొందరు చేతిలో కర్రలను పట్టుకొని మరీ వెళ్తున్నారు. రోడ్లపై గుంపులుగా ఉంటున్న వీధి కుక్కలను చూసి సాయంత్రం చిన్నారులను రోడ్లపైకి పంపించాలంటే తల్లితండ్రులు భయపడుతున్నారు. వీధి కుక్కల సంఖ్య పెరిగిపోవడంతో వాటి భారిన పడుతూ ఆసుపత్రులలో చేరుతున్న వారి సంఖ్య సైతం పెరుగుతోంది. పట్టణ ప్రాంతాలలో కుక్క కాటుకేసుల సంఖ్య విపరీతంగా పెరుగుతున్నట్లు ఆసుపత్రి వర్గాలు పేర్కొంటున్నాయి. వీధి కుక్కలను కట్టడి చేయడంపై ప్రభుత్వం సిరియస్‌గా దృష్టి సారించాలని కోరుతున్నారు. మున్సిపాలిటీలో అయితే వీధి క్కులను కట్టడి చేసేందుకు ఎలాంటి యంత్రాంగం లేదు. వీధి కుక్కలను కట్టడి చేసేందుకు ఉన్న ఏకైక మార్గం వాటి సంతతిని తగ్గించడం. ఇందుకు వీది కుక్కలను పట్టుకొని కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయాల్సి ఉంటుంది. ఇందుకు ప్రత్యేకంగా పశువైద్యులను నియంత్రించుకోవడంతో పాటు ప్రత్యేక సౌకర్యాలను కల్పించాల్సి ఉంటుంది. అలా కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేసే విధి కుక్కలకు వారం పాటు పర్యవేక్షణలో ఉంచి ఆ తరువాత వదిలిపెట్టాల్సి ఉంటుంది. ఇలాంటి సౌకర్యాలు పట్టణ, గ్రామాలలో ఎక్కడా లేకపోవడంతో ప్రతికూలంగా మారింది.

## నాగారంలో బంగారం, నగదు చోరి

పరకాల, మార్చి 14, ప్రభాతవార్త

పరకాల మండలంలోని నాగారం గ్రామంలో ఓ ఇంట్లో చోరి జరిగింది. గ్రామానికి చెందిన కంకణాల శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బీరువాను పగలకొట్టి బీరువాలోని తులంనగర బంగారం, 10వేల రూపాయల నగదు దొంగలించినట్లు బాధితుడు తెలిపారు. గత పదిహేను రోజుల క్రితం అదే ఆ కాలనీలో చోరి జరిగిందని కాలనీ వాసులు తెలిపారు. సీసీ కెమెరాలు ఉన్నప్పటికి చాచక్యం ప్రదర్శించి వాటికంట పడకుండా తప్పించుకున్నారంటే గ్రామస్తులే దొంగతనానికి పాల్పడుతున్నారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఒంటి పూట బడులు సంపూర్ణంగా నిర్వహించాలి

**-టిపిటిఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్‌కుమార్**

పరకాల, మార్చి 14, ప్రభాతవార్త



తీవ్రమైన ఎండల దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన విద్యాశాఖ జీవో నిబంధనల మేరకు ఈ నెల 15 నుండి అన్ని ప్రైవేటు పాఠశాలలో ఖచ్చితంగా ఒంటిపూట బడులు నిర్వహించాలని తెలంగాణ ప్రైవేటు ఉపాధ్యాయ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సునిల్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది ఫిబ్రవరి నుండే విపరీతమైన ఎండ తీవ్రత ఉన్న కారణంగా ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలు ఏవిధంగా ఉన్నాయో అదేవిధంగా మార్చి 15 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించాలని విద్యార్థులకు వేసవికాలంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చల్లని నీరు ఫ్యాన్స్ వసతులు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు వడదెబ్బ తగతకుండా డీహైడ్రేషన్ లాంటివి జగరకుండా సంబంధిత యాజమాన్యులు తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. యాజమాన్యాలు మానవతా దృక్పథంతో విద్యార్థులకు మాత్రమే సెలవు ఇచ్చి ఉపాధ్యాయులను క్యాంపెనింగ్ పేరుతో ఎండలో తిప్పి, హింసించే ప్రైవేటు విద్యాసంస్థలపైన యాజమాన్యాలపైన చర్యలు తీసుకోవాలని, ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులను, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి ఆయా పాఠశాలలపైన చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర కమిటీ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా టిపిటిఎఫ్ ఆందోళనలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు అనల్, సల్మాన్, అశోక్, కృష్ణారెడ్డి, స్రవంతి, పవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ యువత మెగాజాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిరుద్యోగ యువత జాబ్‌మేళాను సద్వినియోగ పర్చుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా పిలుపునిచ్చారు. వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో టియంఐ ఫౌండేషన్ ట్రస్ట్ వారి సహకారంతో మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమీషనర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 16వ తారీఖు శనివారం రోజు స్థానిక హనుమకొండ కాకతీయ డిగ్రీ కళాశాలలో ఉదయం పది గంటల నుండి నిర్వహించబడే ఈ మెగా జబ్ మేళాలో సుమారు 3వేలకు పైగా వివిధ ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ నియామకాలను చేపట్టడం జరుగుతుందని. ఈ జాబ్ మేళాలో పాల్గొను యువత కనీసం పదవ తరగతి పాసై ఉండాలని ఇందులో పాల్గొనే యువత ముందుగా బిటి.ఎల్వై/జేఎంఫామ్ సైట్ ద్వారా తమ వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. వరంగల్ కమిషనరేట్ పోలీసులు అందిస్తున్న ఈ సదావకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని యువతకు తెలిపారు.

## కాకతీయ వైద్య కళాశాల విద్యార్థుల నిరసన

ప్రభాతవార్త-బాలసముద్రం:




కాకతీయ మెడికల్ కళాశాల పరిధిలో అధ్వానంగా మారిన రహదారులను తక్షణమే బాగు చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ అసోసియేషన్, కెయంసి వైద్య విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. కేయంసి పరిధిలోని రోడ్ల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఈ విషయం అనేక సార్లు సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు విద్యార్థులు గురువారం మెడికల్ కళాశాల ఆవరణలో రోడ్ల దుస్థితి, హాస్టల్ వసతిలో లోపాలపై మరియు స్టూడెంట్స్‌కి సరిపడా బస్సులు లేవు అని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కానీ యెడల పోస్టింగ్స్, విద్యా కార్యకలాపాలను బహిష్కరణ చేస్తామని తెలిపారు. కాకతీయ మెడికల్ కళాశాల పరిధిలోని రహదారులు, వీధి దీపాలను వెంటనే ఏర్పాటు చేయాలని లేని పక్షంలో తమ ఆందోళన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ప్రకటించారు.

## గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలని పరకాల ఎమ్మెల్యేకు వినతిపత్రం

ప్రభాతవార్త-బాలసముద్రం:



హనుమకొండలో గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించాలని కోరుతూ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డిని విగ్రహ కమిటీ నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గద్దర్ అంటే తనకు గౌరవం, అభిమానం అని అన్నారు. సంబంధిత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకుపోయి, అనుమతుల కోసం సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబురావు మాట్లాడుతూ గద్దర్ అంటే ఈ దేశ ముఖచిత్రమని అన్నారు. ఈ మహనీయుని విగ్రహం హన్మకొండలోని అంబేద్కర్ చౌరాస్తాలో ఏర్పాటు చేయాలని సంకల్పించామని, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్దర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు కోంద్ర నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి జిలుకల శ్రీనివాస్, సలహాదారు మన్నె బాబురావు, ఉపాధ్యక్షులు గాజాల గోవర్ధన్, కార్యదర్శి మండలోజు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, కార్యదర్శులు గద్దర్ సాంబయ్య, రవిప్రసాద్, సాదు కుమారస్వామి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## దాడికి గురైన రైతును పరామర్శించిన దళిత ప్రజా సంఘాల నాయకులు

పర్వతగిరి, మార్చి 14, ప్రభాతవార్త



పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన రైతు బొంపెల్లి చెన్నారావు ఇటీవల దాడికి గురై చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకున్న ప్రజా సంఘాల నాయకులు కాజీపేటలో చెన్నారావు సమీప బంధువు ఇంట్లో రైతు చెన్నారావును పరామర్శించి దాడికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కారణాలు ఏవైనప్పటికి రైతు చెన్నారావుపై దాడి చేయడం అప్రజాస్వామికమని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పరామర్శలో తెలంగాణ అంబేద్కర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, ఆర్ఎస్‌పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, రైతు సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ ఎన్నమనేని వెంకటేశ్వర్‌రావు, రైతు జిల్లా నాయకులు సూరినేని విజయ్‌కుమార్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

పర్వతగిరి, మార్చి 14, ప్రభాతవార్త



మండలంలోని చెరువుకొమ్ముతండా గత కొద్ది రోజుల క్రితం కరెంట్ షాక్‌తో ఇల్లు కాలిపోవడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామని ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఇల్లు కట్టిస్తామని హామి ఇచ్చిన వర్ధన్నపేట శాసన సభ్యులు విశ్రాంతి ఐపీఎస్ అధికారి కేఆర్‌నాగరాజు, అనంతరం మూడు లక్షల రూపాయలతో సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు బొపెల్లి దేవందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, రతన్‌రావు, స్థానిక గ్రామ పార్టీ నాయకులు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వెంటనే చెల్లించాలి

### -పరకాల మున్సిపల్ కమీషనర్ నర్సింహా

పరకాల, మార్చి 14, ప్రభాతవార్త



పరకాల మున్సిపాలిటీ పరిధిలోని గృహ యజమానులు పెండింగ్‌లో ఉన్న తమ ప్రాపర్టీ టాక్స్‌లను వెంటనే చెల్లించాలని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలను మున్సిపల్ కమీషనర్ నర్సింహా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు అధికారులు బిల్ కలెక్టర్లు, మీసేవా కేంద్రాల ద్వారా చెలినంచవచ్చని తెలిపారు. ఈ నెల చివరి వరకు వంద శాతం వసూలు చేసి మున్సిపాలిటీలో ప్రాపర్టీ టాక్స్ వసూళ్లలో మొదటి స్థానంలో నిలబెట్టాలని ఆయన సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరు ప్రాపర్టీ టాక్స్‌లను వెంట వెంటనే చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ప్రాపర్టీ టాక్స్ చెల్లించే విషయంలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నమైన మున్సిపల్ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల విషయంలో వేగం పెంచవలసి అవసరం ఉన్నదని అధికారులకు సూచించడం జరిగిందన్నారు.

## రజక ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలి

పరకాల, మార్చి 14, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామి ఇచ్చిన మాదిరిగా రజక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని రజక సంఘం పట్టన కన్వీనర్ నడిగొట్టు శంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక ఫెడరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా నిరుపేదలైన రజకులకు న్యాయం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అనేక మంది రజకులు దారిద్రరేంఖకు దిగువన ఉన్నారని వారిని ఆదుకోవాలని అన్నారు. రజక ఫెడరేషన్ ఏర్పాటు చేసిన పక్షంలో రజకులు కాంగ్రెస్‌కు అండగా ఉండి అత్యధిక ఎంపీ స్థానాలను గెలిపిస్తారని అన్నారు. రజక ఫెరేషన్ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం, మార్చి 14, ప్రభాతవార్త.

మండలకేంద్రంలోని రైతువేదికలో గురువారం తహశీల్దార్ బి స్వర్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 30మంది లబ్దిదారులకు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కళ్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచితప్రయాణం, చేయూత పథకం ద్వారా 10లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి పథకం ద్వారా 200యూనిట్లవరకు ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా 500రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నట్టు తెలిపారు.

## ఆరోగ్య జాగ్రత్తలపై వ్యవసాయ కూలీలకు అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 14 :



మణుగూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సీడీపీవో పి.జయలక్ష్మి గురువారం మండలంలోని అన్నారం గ్రామంలో వ్యవసాయ కూలీలకు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాల ఆవశ్యకతను, పెరటితోటల పెంపకం, పౌష్టికాహారం తదితర అంశాలపై వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పోషన పక్వాడ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుశీల, ఏడబ్ల్యూటీ కళావతి, వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికునికి తీవ్రగాయాలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 14 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం సీహెచ్‌పీలో గురువారం రెండవ షిఫ్టు నందు ఎల్.సుబ్రహ్మణ్యం నాయుడు అనే కార్మికుడు ప్రమాదవశాత్తు బెల్ట్‌లో పడిపోవడంతో కాలుకు తీవ్రగాయాలయ్యాయి. విధులు నిర్వహిస్తుండగా పుల్కాట్ వేసి పనిచేస్తుండగా బెల్ట్ ఆన్ కావడంతో బెల్ట్‌పై ఉన్న కాలుకు తీవ్రగాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో గాయపడిన సుబ్రహ్మణ్యం నాయుడుని వెంటనే ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఆస్పత్రి అక్కడి నుంచి హైద్రాబాద్ తరలించినట్లు ఏరియా కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన సుబ్రహ్మణ్యం నాయుడుని ఏరియా ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, టీబీజీకేఎస్ తదితర యూనియన్ల నాయకులు ఆస్పత్రిలో పరామర్శించినట్లు తెలిపారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### -శ్రీవేంకటేశునికి ప్రత్యేక పూజలు

### నిర్వహించిన ఎమ్మెల్యే పాయం దంపతులు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 14 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ శ్రీవేంకటే శ్వరస్వామి ఆలయం 9వ వార్షికోత్సవంలో భాగంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు గురువారం బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ దంపతులు, ఆలయకమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏరియా కార్మికసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

